ఉచిత బిర్యాని పొట్లాల పంపిణీ కార్యక్రమం

నవతెలంగాణ-చింతపల్లి

తమిళ స్టార్ సూర్య జన్మదిన వేడుకల సందర్భంగా ఆదివారం చింతపల్లి మండలంలోని కురుమేడు గ్రామానికి చెందిన సూర్య వీర అభిమాని సీతా రమేష్ స్వశక్తితో హోటల్ నడిపించుకుంటూ వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు బిర్యానీ ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తమిళ స్టార్ సూర్య తన అభిమాన నటుడని ఆయన చేసే స్వచ్ఛంద కార్యక్రమాలు నన్ను ఎంతో జీవితంలో ప్రేరేపణ కల్పించిందన్నారు. దాని ద్వారానే ప్రతి సంవత్సరం సూర్య జన్మదిన వేడుకలు మారుమూల గ్రామంలో పేదవారికి సాయం చేయడం సంతోషకరమని తెలిపారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల నిరసన

నవతెలంగాణ-భువనగిరి

మణిపూర్ రాష్ట్రంలో జరిగిన ఘటనను నిరసిస్తూ నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ బీఎస్పీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఎస్పీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా మహిళా కన్వీనర్ సంతోష్ మాట్లాడుతూ జరుగుతున్న కేంద్ర, రాష్ట్రంలోని పాలకులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.బాధితులకు అండగా నిలిచి ఆ రాష్ట్రంలో శాంతిని నెలకొల్పాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి బండారు రవివర్ధన్, జిల్లా ప్రధాన కార్యదర్శి బిచ్చాల మహేష్, జిల్లా కోశాధికారి వడ్డేపల్లి దాసు, జిల్లా ఈసీ సభ్యుడు కోరబోయిన పాండు, సీనియర్ నాయకులు బట్టు రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



బీజేపీని గద్దె దించేందుకు ఏకంకావాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మానవతా విలువలను మంటగలుగుతున్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజాస్వామ్య వాదులంతా ఏకంకావాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలోని వినాయక గార్డెన్స్‌లో ఆదివారం నార్కట్‌పల్లి, చిట్యాల కట్టంగూరు మండలాల పార్టీ సభ్యులకు ఏర్పాటు చేసిన రాజకీయ శిక్షణ తరగతులకు ప్రిన్సిపాల్‌గా వ్యవహరించి ఆయన మాట్లాడారు. చారిత్రాత్మకమైన ప్రపంచవ్యాప్తంగా విలువలతో కూడిన భారతీయ సంస్కృతిని మంట కలిపే విధంగా బీజేపీ పాలిత ప్రాంతాల్లో మహిళలకు, మైనార్టీలకు, దళితులకు, బడుగు బలహీన వర్గాలకు భద్రత లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. భారతదేశం తలదించుకునేలా బీజేపీ పాలిత ప్రాంతమైన మణిపూర్‌లో మహిళల పట్ల జరిగిన తీరును దేశ ప్రజలందరూ ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో, దేశంలో బీజేపీ అరాచకాలకు అడ్డుకట్ట వేసేందుకు గ్రామ గ్రామాన ప్రజలు తిరగబడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈనెల 25న దేశవ్యాప్తంగా ప్రధాని మోడీ దిష్టిబొమ్మలను దహనం చేసే కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన విజయవంతం చేయాలని కోరారు. గ్రామాల్లో యువత చెడు వ్యసనాలకు బానిసలవతున్నారని, వ్యసనాలకు దూరంగా గ్రామాలను సస్యశ్యామలం చేయాల్సిన అవసరం అందరికీ ఉందని పేర్కొన్నారు. ఈ శిక్షణ తరగతుల్లో భాగంగా ముందుగా జిల్లా కమిటీ సభ్యులు శ్రీరామోజు వెంకటేశ్వర్లు పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు ఎస్ఆర్.వెంకటేశ్వర్లు, జిట్ట నగేష్, జుట్టు సరోజ, పెంజర్ల సైదులు, మండల కార్యదర్శులు చెరుకు పెద్దు లు, అరూరు శ్రీనివాస్, మాజీ మండల కార్యదర్శి గాలి నరసింహ, చింతపల్లి బయన్న, దండు రవి, దండు నాగరాజు పాల్గొన్నారు.

మణిపూర్ ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేయాలి

- సంఘీభావంగా 25న ర్యాలీ
- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేశ్

మిర్యాలగూడ: మణిపూర్ ప్రభుత్వాన్ని వెంటనే బర్తరఫ్ చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మణిపూర్ రాష్ట్రంలో జరిగిన సంఘటన దేశ ప్రజలు సిగ్గుపడేలా ఉందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మౌనం వలన ప్రజలపై దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వాలు హింసకాండనుకు ప్రోత్సహించడం సరైంది కాదన్నారు. మణిపూర్ ప్రజలకు సంఘీభావంగా ఈనెల 25న మిర్యాలగూడ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజాసంఘాల బాధ్యులు, అభిమానులు, మేధావులు, స్వచ్ఛంద సంస్థలు అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) నాయకులు మూడవత్ రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, భవాండ్ల పాండు, వినోద్ నాయక్, శశిధర్‌రెడ్డి, రొంది శ్రీను, పరుశురాములు, జాతంగి సైదులు తదితరులు పాల్గొన్నారు.



రాజకీయ ప్రాతినిధ్యం కోసం పెరికలమంతా ఏకమై ఉద్యమిస్తాం

సూర్యాపేట: రాజకీయ పార్టీలు పెరిక కులస్తులకు రాజకీయాల్లో సరైన ప్రాతినిధ్యం కల్పించే వరకు పెరిక కులస్తులమంతా ఐక్యంగా ఉద్యమిస్తామని మున్సిపల్ మాజీ చైర్మెన్, పెరిక సంఘం రాష్ట్ర నాయకులు జుట్టుకొండ సత్యనారాయణ అన్నారు. పెరికల ఆత్మగౌరవం - రాజకీయ ప్రాధాన్యత అనే అంశంపై ఆదివారం స్థానిక త్రివేణి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన పెరిక కులనాయకుల రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు.తెలంగాణ సాయుధ పోరాట ఉద్యమ చరిత్ర కలిగిన జిల్లా కేంద్రంలో పెరికల ఆత్మగౌరవం రాజకీయ ప్రాధాన్యత కోసం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 200 గ్రామాల్లో 1,50,000 జనాభ పెరికలు ఉన్నప్పటికీ వారికి రాజకీయంగా సరైన ప్రాతినిధ్యం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో ఏ రాజకీయ పార్టీ కూడా పెరికలకు సరైన ప్రాతినిధ్యం ఇచ్చేందుకు ఆలోచన చేయడం లేదన్నారు.అందుకోసం పార్టీలపై ఒత్తిడి తెచ్చేందుకే ఈ సమావేశాన్ని నిర్వహించామన్నారు.జనాభా దామాషా ప్రకారం పెరిక కులస్తులకు రాజకీయాల్లో అవకాశం కల్పించాలని, ఆయా రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు.గతంలో తాము పాలించిన పాలనలో నిజాయతీని గుర్తించాలన్నారు.30 ఏండ్లకిందే తాను మున్సిపల్ చైర్మెన్‌గా సూర్యాపేట పట్టణాన్ని ఉత్తమ పట్టణంగా తీర్చిదిద్దానన్నారు.అనేక పార్టీల్లో తామున్నామని సరైన ప్రాతినిధ్యం ఇవ్వాలని కోరారు.జిల్లాకేంద్రంలో పెరికల ఆత్మగౌరవ భవనం కోసం రెండెకరాల స్థలాన్ని మంజూరు చేయాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డికి విన్నవించగా మంజురుకు హామీ ఇచ్చారన్నారు.కాంగ్రెస్ బీసీ గర్జన నిర్వహిస్తుండగా, బీఆర్ఎస్ పార్టీ జిల్లాస్థాయి సమావేశాలకు వెళ్తుందని, బీసీ ఉద్యమాల్లో మన వంతు పాత్ర పోషించాలన్నారు. శాసనసభలో, పార్లమెంట్‌లో బీసీలకు సరైన సీట్లు కేటాయించి రాజ్యాధికారంలో భాగస్వా ములను చేయాలన్నారు.తమ కులానికి వృత్తి లేదని వ్యవసాయం, విద్య, రాజకీయమే వృత్తులన్నారు.ఈ సమావేశానికి కొన్ని నియోజకవర్గాల నుంచి నాయకులు వస్తుంటే పోవద్దని హెచ్చరికలు జారీ చేయడం బాధాకరమన్నారు.టీపీసీసీ వికలాంగుల విభాగం చైర్మెన్ ముత్తినేనివీరయ్య, పెరికసంఘం జిల్లా అధ్యక్షులు వనపర్తి లక్ష్మీనారాయణ, ప్రధానకార్యదర్శి సముద్రాల రాంబాబు ,అంగిరేకుల నాగార్జున, పత్తిపాక వేణుధర్, సుంకరి అజయ్‌కుమార్, డాక్టర్ ఎంఎస్.శివరామకృష్ణ, డాక్టర్ సుధీర్, పిన్నేని కోటేశ్వర్‌రావు, దొంగరి యుగంధర్,పట్టణ అధ్యక్షులు బాల్తు శ్రీనివాస్, కార్యదర్శి బందుశ్రీధర్, వివిధ రాజకీయ పార్టీల పెరిక కులనాయకులు అంగిరేకుల నాగభూషణం, పాండు,జూకూరి రమేశ్, కోతి పుల్లయ్య, బొలిశెట్టి వెంకటేశ్వర్లు, బుక్కరాజు కోటేశ్వర్, కోతి మధు, బాదెధర్మయ్య, బొలిశెట్టి మధు, బత్తులఅశోక్, కందుల చంద్రశేఖర్, తొగరు రమేష్ పాల్గొన్నారు.

మహారాజశ్రీ గౌరవ జూనియర్ సివిల్ జడ్జిగారి కోర్టు: చౌటుప్పల్
O.S.No.270/2022

Between:
1.నరికొండ యాదగిరి
2.చెన్నబత్తిని రాములమ్మ
3.చెన్నబత్తిని సమ్మక్క
4.నరికొండ సారయ్య
5.నరికొండ గందయ్య
6.నరికొండ లక్ష్మణ్
7.సింగజోజీ సారమ్మ
8.నరికొండ రేణుక
9.చెన్నబత్తిని లలిత .....పిటిషనర్లు/వాదులు

మరియు

1.తహశీల్దార్ మండల్ రెవెన్యూ ఆఫీసు పోచంపల్లి యాదాద్రి భువనగిరి జిల్లా.
2. ఇంకా ఎవరైనను .....రెస్పాండెంటులు/ప్రతివాదులు

సమన్లు

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా పైన తెలిపిన వాదులు ప్రతివాదులపైన లీగల్ హెయిర్ స్టేటస్ గురించి ప్లాట్ నెం.67 లోని ఇంటి స్థలము,189 చ.గజాలు, సర్వే నెం.466, పోచంపల్లి గ్రామము మరియు మండలం,యాదాద్రి భువనగిరి పై పైన తెలిపిన కోర్టులో O.S.No.270/2022 దావా వేసియున్నారు.అట్టి దావాలో 1 మరియు 2వ నెంబర్ గల ప్రతివాదులకు, ఎవరికైనా ఎలాంటి అభ్యంతరాలు ఉన్న వారి యొక్క హాజరు గురించి తేది: 28.08.2023 రోజున పైన తెలిపిన కోర్టులో స్వయంగా గాని న్యాయవాది ద్వారా గాని ఉదయం గం.లు 10.30 నిమిషములకు హాజరుకాగలరు. ఒకవేళ హాజరుకానీ పక్షములో దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టువారి అనుమతితో)


పంతంగి శోభన్‌బాబు
మాధగాని వెంకటేశం
న్యాయవాదులు,చిట్యాల,
సెల్: 9848251705.

చౌటుప్పల్
తేది:24.07.2023.

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది

పల్లపోతు నాగేశ్వరరావు S/o.వెంకటేశ్వరరావు R/o.H.No.28-632, సుందర్ నగర్, మిర్యాలగూడ కు చెందిన ఒరిజినల్ డాక్యుమెంట్ No.1857/1998 గలది ఇంటి నుండి బస్టాండ్‌కి బైక్‌పై వెళ్తుండగా పోయినది. దొరికినవారు సెల్:6302911952 నెంబర్‌కు అందజేయగలరు.

నేడు పుట్టపాక అమరవీరుల వర్ధంతి



- ఎస్ఎఫ్ఐ,డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండలంలోని పుట్టపాక గ్రామంలో నేడు అమరవీరుల 24వ వర్ధంతి సభ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ,డీవైఎఫ్ఐల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని చౌటుప్పల్ ఏసీపీ మొగులయ్య ప్రారంభించనున్నారు.అనంతరం నిర్వహించే బహిరంగ సభలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లినర్సిరెడ్డి, పలువురు సీపీఐ(ఎం)నేతలు ప్రసంగిస్తారు.గ్రామానికి చెందిన నలుగురు సీపీఐ(ఎం) నాయకులు భూమి కోసం జరిగిన దాడుల్లో ప్రజల కోసం ప్రాణాలర్పించారు.24 ఏండ్లు కావస్తున్న వారి ప్రాణత్యాగాలు వృధా కానివ్వమంటూ అమరుల యాదిలో అనేక సేవ కార్యక్రమాలు చేపడుతున్నారు.1999లో గ్రామానికి చెందిన అరాచకముఠా జరిపిన హత్యాకాండలో అప్పటి సీపీఐ(ఎం) డివిజన్ నాయకులు సుక్క అబ్బయ్య,డివిజన్ కమిటీ సభ్యులు మర్రి నర్సిరెడ్డి,మండల కమిటీ సభ్యులు నడికుడి శంకరయ్య, నడికుడి బచ్చయ్య రక్తం చిందించారు.అమరులరక్తంతో పుట్టపాక నేల తడిసిముద్దయింది.అమరుల రక్తం వృథా కానివ్వొద్దనే తలంపుతో ఎస్ఎఫ్ఐ,డీవైఎఫ్ఐ నాయకులు ప్రతిఏడాది వారి వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నారు.సేకరించి రక్తాన్ని పలువురి పేద ప్రజలకు ఉచితంగా అందజేస్తున్నారు.నేడు పుట్టపాక గ్రామంలో అమరవీరుల 24వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ,డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నారు.ముఖ్య అతిథిగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి రానున్నారు.చౌటుప్పల్ ఏసీపీ మొగులయ్య, సీఐ రాజేష్ నారాయణపురం ఎస్సై రాఘవేందర్ పాల్గొననున్నారు.గ్రామంలో నలుగురు మెరిక లాంటి నాయకులను కోల్పోయినా ఆ పార్టీ కార్యకర్తలు,కుటుంబసభ్యులు ధైర్య పడలేదు.చావు,పుట్టుక మనిషి జీవితంలో భాగమేనని భావించారు.గుండెల నిండా మనోధైర్యం నింపుకొని ప్రజల కోసం ప్రాణాలర్పించిన అమరుల ఆశయాల కొనసాగింపు కర్తవ్యాలను ఎంచుకున్నారు.వారి జ్ఞాపకార్థం పుట్టపాక, మండలకేంద్రంలో స్మారక భవనం నిర్మించారు.అమరుల గుర్తుగా పుట్టపాకలు భగత్‌సింగ్ విగ్రహ నిర్మాణం చేపట్టారు.1999 ఫిబ్రవరి 9న పుట్టపాక గ్రామానికి చెందిన అరాచక ముఠా సుక్కఅబ్బయ్యను అత్యంతకిరాతకంగా నరికిచంపారు.అదే సంవత్సరం జూలై 24న మర్రి నర్సిరెడ్డి, నడికుడి శంకరయ్య,నడికుడి బచ్చయ ల ఇండ్లపై దాడి చేసి నిద్రిస్తున్న వారిని చంపారు.ఎర్ర జెండా పోరాటంలో కుటుంబ పెద్ద దిక్కులను కోల్పోయిన ఆ కుటుంబ సభ్యులు నేటికీ పార్టీని వీడలేదు.మరింత పట్టుదలతో పార్టీ కార్యక్రమాల్లో మమేకమై పనిచేస్తున్నారు.ఎర్ర జెండా ఔనత్యాన్ని ఇప్పటి తరాలకు చాటి చెప్తున్నారు.

బీజేపీ దుర్మార్గాలకు మణిపూర్ పరాకాష్ట



- పుల్వామా దాడులు బీజేపీ సృష్టే
- కాశ్మీర్‌లో మరో రచ్చకు తెరలేపే వ్యూహం
- దేశ రాజకీయాల్లో బలహీన పడ్డ కాంగ్రెస్
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

బీజేపీ దుర్మార్గాలకు మణిపూర్ ఉదంతం పరాకాష్టగా నిలిచిందని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి మండిపడ్డారు.ఎన్నికల సమీపిస్తున్న కొద్దీ అలజడులు సృష్టించి లబ్దిపొందాలన్నది బీజేపీ వ్యూహంలో భాగంగా కనిపిస్తుందన్నారు.గడిచిన లోకసభ ఎన్నికల్లో పుల్వామా ఉదంతమే ఇందుకు నిదర్శనమన్నారు.నిజానికి పుల్వామా ఉదంతం బీజేపీ సృష్టేనన్నారు.ఆదివారం స్థానిక సదాశివారెడ్డి ఫంక్షన్‌హాల్‌లో జరిగిన బీఆర్ఎస్ శ్రేణుల సమావేశంలో ఆయన మాట్లాడారు.సంఘ్ పరివార్ క్రియేటివిటీలో భాగమే పుల్వామా దాడులుగా ఆయన అభివర్ణించారు.వచ్చే లోక్‌సభ ఎన్నికల నాటికి కాశ్మీర్‌లో మరో రచ్చ సృష్టించేందుకు బీజేపీ కుట్రలు పన్నుతోందని ఆరోపించారు.బీజేపీపై దేశ ప్రజల్లో భ్రమలు తొలగడంతో అడ్డదారిలో మెజారిటీ ప్రజల్లో పొలరైజేషన్ సృష్టించి అధికారంలోకి రావాలి అన్నది సంఘ్ పరివార్ ఆలోచన అని ఆయన విమర్శించారు.అయితే దేశవ్యాప్తంగా మోడీపై ప్రజల్లో మోజు తగిందన్నారు.కర్నాటక ఫలితమే ఇందుకు నిదర్శనమన్నారు.మోడీకి వ్యతిరేకంగా పడిన ఓటని పేర్కొన్నారు. ప్రధాని హోదాలో మోడీ చేసిన రోడ్‌షోలకు జనామోదం లభించలేదన్నారు.ప్రధాని కాకముందు మోడీ ఎక్కడా రోడ్‌షో చేసిన దాఖలాల్లేవన్నారు.బీజేపీ విధానాలు సామాన్యులకే కాకుండా విద్యావంతులకూ నచ్చడం లేదన్నారు.దేశ రాజకీయాల్లో కాంగ్రెస్ బలహీన పడిందన్నారు.చెడగొట్టే వాడి కంటే ఏమీ చేయలేని వాడే బెటర్ అనుకుని అక్కడ కాంగ్రెస్‌ను ప్రజలు అక్కున చేర్చుకున్నారన్నారు.అదీను ఎంతోకాలం నిలబడ లేదన్నారు.ఎన్నికల హామీలు అమలుపర్చడంలో అధికార పార్టీ అప్పుడే విఫలమైందన్న ఆరోపణలు రావడం గర్హనీయమన్నారు.

కాంగ్రెస్ శ్రేణులు కలిసికట్టుగా పనిచేయాలి

- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-వలిగొండరూరల్

కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపునకు ప్రతిఒక్కరూ సమన్వయంతో కృషిచేయాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పార్టీ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.ఆదివారం మండలకేంద్రంలో నిర్వహించిన ఆపార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నానని తెలిపారు.భువనగిరి నియోజకవర్గంలో కొందరు నాయకులు బీసీసామాజిక వర్గం పేరుతో అంతర్గత సమావేశాలు ఏర్పాటుచేసి పార్టీని అయోమయానికి గురి చేస్తున్నారని తెలిపారు.వారికి అండగా ఓ ప్రజాప్రతినిధి ఉన్నారని చెపుతుండడంతో బాధ కలుగుతుందని తెలిపారు.ఆ ప్రజాప్రతినిధికి గత ఎన్నికల్లో గెలుపునకు శక్తివంచన లేకుండా కృషి చేశామన్నారు.ఇలాంటి ఘటనలతో నియోజకవర్గంలోని కాంగ్రెస్ శ్రేణులు అయోమయంలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పార్టీ అధిష్టానం చొరవ చూపాలని కోరారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేశ్, మండలఅధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, తుమ్మల నర్సయ్య, గరిసెరవి, బద్దం సంజీవరెడ్డి, కుంభం వెంకటపాపిరెడ్డి, పలుసం సతీష్,వల్లెర్ల సుధాకర్, పాలకుర్ల వెంకటేశం, కంకల కిష్టయ్య, పాశం స్వామి, కుందారపు కొమురయ్య, బత్తిని లింగయ్య, బత్తినిసహదేవ్, కొండూరు సాయి తదితరులు పాల్గొన్నారు.



అప్పుడు అలా....! ఇప్పుడిలా....!



- వేసవిలో వెనుక వచ్చే వారిపై కంకర, దుమ్ము
- వర్షాకాలంలో గుంతలమయం
- క్వారీ లారీలతో పాడైపోతున్న రోడ్లు
- ప్రాణసంకటంగా ప్రయాణం
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ఓవర్ లోడ్‌తో భారీ వాహనాలు రోడ్లపై తిరుగుతుండడంతో ప్రజలకు, ఇతర వాహనదారులకు ఇబ్బందికరంగా మారింది. ఎప్పుడు ఏ ప్రమాదం చోటు చేసుకుంటుందోనని హడలిపోవాల్సిన పరిస్థితి తలెత్తింది. అలాంటి వాహనాలను అదుపు చేయడంలో అధికారులు విఫలమవుతున్నారు. మండలంలోని దుపహాడ్ గ్రామానికి చేరువలోని క్వారీ నుండి లారీలు, టిప్పర్లలో డస్టు, కంకర, ఇసుక, మట్టి వంటి వాటిని నిబంధనలకు విరుద్ధంగా లారీ బాడీకి పైగా నింపుకొని తరలిస్తుండటంతో ప్రమాదకరంగా మారింది. వేసవిలో కంకర వంటి రాళ్లు వెనక వచ్చే వాహనాలపై పడుతుండటంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. అధికలోడు కారణంగా రోడ్లు పూర్తిగా గుంతలమయంగా మారి వర్షాల కారణంగా గుంతలలో నీరు చేరి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయినా సంబంధిత అధికారులు మాత్రం తమకు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు.

పాడవుతున్న రోడ్లు..

మండలంలోని దుపహాడ్, న్యూ బంజారాహిల్స్ తండాలో మధ్యలోని క్వారీ, మైనింగ్‌ల నుంచి కంకర, డస్టు మొరం వంటివి ఇతర ప్రాంతాలకు లారీలు, టిప్పర్ల ద్వారా నిత్యం తరలిస్తున్నారు. నింపాల్సిన బరువు కంటే అదనంగా తరలిస్తున్నారు. 25 టన్నుల సామర్థ్యం ఉన్న లారీలో 30 నుంచి 40 టన్నుల మేర నింపి తరలిస్తున్నారు. దీంతో రోడ్లు గుంతలుగా ఏర్పడి పూర్తిగా పాడవుతున్నాయి. ఓవర్ లోడ్‌తో ఏర్పడిన గుంతల్లో వర్షాల కారణంగా నీరు నిండి ద్విచక్ర వాహనదారులు, ప్రయాణికులు భయందోళన చెందుతున్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందో అని వాపోతున్నారు.

పరిమితికి మించి లోడింగ్

మండలంలోని క్రషర్ పరిశ్రమల నుంచి లారీలు పరిమితికి మించి లోడింగ్ తీసుకువెళ్తున్నాయి. చిన్న చిన్న గుంతలు, స్పీడ్ బ్రేకర్స్, మలుపుల వద్ద బీటీ రోడ్డు కిందకు దిగినప్పుడు, సడన్ బ్రేకులు వేసినప్పుడు కంకర రోడ్డుపై పడుతుంది. వాహనదారులు ఈ కంకరపై వెళుతుండటంతో ద్విచక్ర వాహనాలు అదుపు తప్పి పడిపోతున్నారు. పరిమితికి మించి లోడింగ్ చేయరాదనే నిబంధనలను క్రషర్ పరిశ్రమ నిర్వాహకులు, లారీల యాజమాన్యం పట్టించుకోవడం లేదని స్థానికులు చర్చించుకుంటున్నారు.



వడ్డె జానమ్మకు సీపీఐ(ఎం) నాయకుల నివాళులు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలంలోని భక్తాళపురం గ్రామ మాజీ సర్పంచ్ వడ్డే జానమ్మ(70) అనారోగ్యంతో ఆదివారం సూర్యాపేట తన కుమారుడి ఇంట్లో మరణించారు. ఆమె మృత దేహానికి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నెమ్మాది మాట్లాడుతూ పార్టీ న్యాయకత్వాన ఆమె అత్త వడ్డే వీరమ్మ సర్పంచ్‌గా పనిచేసిన రోజుల్లో గ్రామ అభివృద్ధికి ఎంతోగానో కృషి చేశారని ఆమె సేవలను కొనియాడారు. జానమ్మ అంతిమ యాత్రలో పార్టీ నాయకులు నెమ్మాది ఆడివయ్య, మాజి జడ్పీటీసీ కోటేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు చింతం వెంకటేశ్వర్లు, యర్రంశెట్టి వెంకటేశ్వర్లు, లక్ష్మీ కాంతారావు, చింతం వీర భద్రయ్య, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.





25న న్యాక్‌బృందం పర్యటన

- బీఆర్ఏఓయూ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ధర్మానాయక్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

డాక్టర్ బీఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయనికి ఈనెల 25న న్యాక్ బృందం జిల్లా కేంద్రానికి వస్తుందని, వైస్ ఛాన్సలర్ సీతారాం, డైరెక్టర్ గంట చక్రపాణి ఆధ్వర్యంలో కోఆర్డినేటర్లు, ప్రొఫెసర్లు, కౌన్సిలర్లు, పూర్వ విద్యార్థులు ఎక్కడ, ఏ స్థానంలో ఉన్న కార్యక్రమానికి హాజరై బీఆర్ఏఓయూకు న్యాక్ గుర్తింపు వచ్చే విధంగా కృషి చేయాలని యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బీ.ధర్మ నాయక్ కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఏఓయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఏఓయు దేశంలోనే మొట్టమొదటి సార్వత్రిక విశ్వవిద్యాలయం అని ఎంతోమంది విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్ది అత్యున్నత స్థానాల్లో ఉంచిందన్నారు. పూర్వ విద్యార్థులు ఎక్కడ, ఏ స్థానంలో ఉన్న ఇదే ఆహ్వానంగా కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఏఓయూ కోఆర్డినేటర్లు రాజారాం, మక్ల, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

- మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

బాల ఉగ్రనరసింహస్వామి దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని యర్రవరం గ్రామంలో స్వయంభుగా వెలసిన బాల ఉగ్ర నరసింహ స్వామి దేవాలయం దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



శిక్షణ పూర్తి చేసిన ఆర్ఎంపీ, పీఎంపీలకు సర్టిఫికెట్లు ఇవ్వాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

శిక్షణ పూర్తి చేసిన ఆర్ఎంపీ, పీఎంపీలకు సర్టిఫికెట్లు ఇవ్వాలని సూర్యాపేట జిల్లా రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు భుజంగరావు అన్నారు. ఆదివారం పట్టణంలోని పద్మశాలి కళ్యాణ మండపంలో హుజూర్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు ఎస్‌కే.మన్సూర్ అలీ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు . బీఆర్ఎస్ ప్రభుత్వం 2004 మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆర్ఎంపీ, పీఎంపీల సమస్యలు నేటికీ పరిష్కారం కాలేదన్నారు. జీవో 4 29 ప్రకారం రాష్ట్రంలో శిక్షణ తరగతులు ప్రారంభించి పరీక్షలను నిర్వహించి ఆర్ఎంపీ, పీఎంపీలకు ప్రభుత్వం సర్టిఫికెట్లు అందించాలన్నారు. ఆర్ఎంపీల శిక్షణ కోసం వైద్య ఆరోగ్యశాఖ పారామెడికల్ శాఖకు ఆదేశాలు జారీ చేయడం పట్ల వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. సూర్యాపేట జిల్లా కార్యదర్శి వెంకన్నగౌడ్ మాట్లాడుతూ పేదలు, బడుగు బలహీన వర్గాలకు గ్రామీణ ప్రాంతంలో ఆర్ఎంపీలు వైద్య సేవ అందిస్తున్నారన్న విషయం ప్రభుత్వం మరువకూడదన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఆర్ఎంపీలు పీఎంపీలు ఎదుర్కొంటున్న సమస్యలను జాప్యం లేకుండా వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంగం గౌరవ అధ్యక్షుడు ఎస్‌కే. బాబు, డివిజన్ అధ్యక్షుడు ఎస్‌కే.మన్సూర్ అలీ, ఖమ్మం ఇండేస్ ఆస్పత్రి డాక్టర్లు ఆలపాటి రమేష్‌రెడ్డి, జొన్నలగడ్డ వరుణ్, అనిల్‌రెడ్డి, భుజంగరావు, సన్నిధి వెంకటేశ్వర్లు, షేక్ మీరా, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ ఆడుతూ జీపీ కార్మికుల నిరసన



బీబీనగర్: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కార్మికులు చేపట్టిన సమ్మె ఆదివారం నాటికి 18వ రోజు కూడా కొనసాగింది. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులు మండల కేంద్రంలోని పోచంపల్లి కోడలు వద్ద బతుకమ్మ ఆడుతూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో జీపీ రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ, పాశం బాలయ్య, మందయాదగిరి, రమేష్, వంగురి బాలరాజు, కోరిమెళ్ళ మాధవి, తొర్రి యాదగిరి, మార్కండేయ, కే.స్వామి, చినాల భవాని, ఉట్ల లింగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపికలో ఎమ్మెల్యేల భాగస్వామ్యం ఉండొద్దు

నవతెలంగాణ-నకిరేకల్

ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఎంపికలో స్థానిక ఎమ్మెల్యేల భాగస్వామ్యం తొలగించాలని పీఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు నూనె వెంకటస్వామి డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక గుడిపాటి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన దళితుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దళితబంధు, గృహలక్ష్మి, వృత్తిదార్ల లక్ష రూపాయల ప్రభుత్వ పథకాలలో లబ్ధిదారుల జాబితాను అధికార పార్టీ ఎమ్మెల్యే చూసిన తర్వాతే ఫైనల్ చేయాలని కేసీఆర్ ప్రభుత్వం నిస్సిగ్గుగా ప్రకటించడం చరిత్రలో ఎప్పుడు జరగలేదన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు మామిడి చంద్రయ్య, నాయకులు దుర్గం జలంధర్, గూఢపూరి పిచ్చయ్య, కోట సతీష్, దుర్గం సైదులు, రెముడాల సర్వయ్య, ఇరుగు వెంకన్న, వంగూరి రూబిన్, దుర్గం నాగయ్య, మంద భిక్షం, మాచర్ల ఎల్లయ్య, యాదగిరి పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

2

సోమవారం 24 జులై 2023

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఐకాన్ హాస్పిటల్ సహకారంతో ఆదివారం స్థానిక ఐశ్వర్య సాయి మందిరంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఐకాన్ హాస్పిటల్‌కు చెందిన వైద్యులు 624 మందికి సేవలు అందించారు. సుమారు రూ.1.10 లక్షలు విలువ గల మందులను పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పల వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డిస్టిక్ గవర్నర్ శివప్రసాద్, యానాల మోహన్ రెడ్డి, క్యాబినెట్ ట్రెజరర్ శాంతయ్య, జెల్ల దశరథ, చార్టెడ్ ప్రెసిడెంట్ అందాల పాపిరెడ్డి, క్లబ్ కోశాధికారి వరాకాంతం నారాయణరెడ్డి, డిస్టిక్ కమిటీ చైర్మెన్ లు బొల్లం కృష్ణమూర్తి, ఎన్ రామ్మోహన్రావు, ఎర్ర శంభు లింగారెడ్డి, దామర సూర్య కుమార్, వైస్ ప్రెసిడెంట్ లు రేపాల సతీష్, బ్రహ్మదేవర రమేష్ పాల్గొన్నారు.

లైంగిక దాడి నిందితులను కఠినంగా శిక్షించాలి

- మణిపూర్ ముఖ్యమంత్రి రాజీనామా చేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ

శ్రీశైలం

నవతెలంగాణ-చండూర్

మణిపూర్‌లోని కాంగ్ ఫోక్సీ జిల్లాలలో కుకి తెగకు చెందిన ఇద్దరూ ఆదివాసి మహిళలను నగ్నంగా ఊరేగించి లైంగిక దాడికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బండ శ్రీశైలం అన్నారు. ఆదివారం చండూరు మండల కేంద్రంలోఏర్పాటు చేసిన సీపీఐ(ఎం) సమావేశంలో ఆయన మాట్లాడారు. మణిపూర్ ఘటనపై ఇప్పటిదాకా నోరేత్తని ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి ముసలి కన్నీరు కారుస్తున్నారని



విమర్శించారు. నేరస్తులను కఠినంగా శిక్షిస్తామని ప్రకటనలు గుప్పిస్తున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిగ్గు లేకుండా ఇలాగే ఉంటే ఈ ఘటనను సుమోటోగా తీసుకుంటామని సుప్రీంకోర్టు తీవ్రంగా వ్యాఖ్యానించిందని, దీంతో దేశంలో పరిస్థితి ఎంత దిగజారిందో అర్థమవుతుందన్నారు. ఆదివాసి మహిళాగా ఉన్న రాష్ట్రపతి ఏమాత్రం స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్ ఫోక్సిలో మహిళలపై అమానుషకాండకు కారకులైన నేరస్తులందరినీ తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి, మొగుదాల వెంకటేశం, సీపీఐ(ఎం) చండూరు మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయగౌడ్, సీఐటీయూ జిల్లా నాయకులు అద్దంకి నరసింహ, చిట్టిమల్ల లింగయ్య, కొత్తపల్లి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ల తనిఖీ

- ఫిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా

ప్రవర్తించాలి : ఎస్పీ అపూర్వరావు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లా ఎస్పీ అపూర్వరావు ఆదివారం దేవరకొండ సబ్ డివిజన్ పరిధిలోని డిండి, చందంపేట పోలీస్ స్టేషన్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని సిబ్బందికి సూచించారు. పోలీస్ స్టేషన్ ఎలా ఉంది, స్టేషన్‌లోని సిబ్బంది వివరాలు, రికార్డుల నిర్వహణ తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, క్రైమ్ రేటును మరింత తగ్గించేందుకు కృషి చేయాలన్నారు. బ్లూకోర్ట్స్, పెట్రో



మొబైల్ పోలీసు సిబ్బంది అనుక్షణం ప్రజలకు అందుబాటులో ఉంటూ డయల్ 100 ఫిర్యాదులపై వెంటనే స్పందించి ఆపదలో ఉన్న వారిని తక్షణమే ఆదుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కేఆర్‌కే. ప్రసాదరావు, దేవరకొండ డీఎస్పీ గిరిధర్, డిండి సిఐ సురేష్, ఎస్ఐ సైదులు, క్రాంతి కుమార్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-చండూర్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని కార్మికులను పర్మినెంట్ చేయాలని ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వేతనాలు ఇవ్వాలని కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదివారం చండూరు, గట్టుప్పల్ మండలాల, చండూరు మండల కేంద్రంలోని చౌరస్తాలో గ్రామపంచాయతీ కార్మికుల రాష్ట్ర వ్యాప్త సమ్మె 18 వ రోజుకు చేరుకుంది. సమ్మెకు ఆయన



చండూర్‌లో..

మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మోగుదాల వెంకటేష్, తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగుల కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు ఏర్పుల సైదులు, నాంపల్లి శంకరయ్య బొమ్మర బోయిన పుష్పలత, దొటి సునీత, కిన్నెర అబ్బయ్య, వెంకటమ్మ, పద్మ, పీ.చంద్రయ్య, వెంకన్న, పరమేష్, మహేందర్, శ్రీనివాస్, బిక్షం, యాదగిరి, నాగరాజు, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : ప్రభుత్వం కాలయాపన



కట్టంగూరులో..

చేయకుండా తక్షణమే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్ అన్నారు. ఆదివారం మరిగూడ మండల కేంద్రంలో కార్మికుల సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పేరుమాండ్ల మంజుల, రమణ, నక్క నరసింహ, సునీత, హనుమంతు, జంగమ్మ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ కలెక్టరేట్ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె విరమించేది లేదని తెలంగాణ ఆల్ అమాలి వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దడంపల్లి సత్తయ్య పేర్కొన్నారు. కట్టంగూరు మండలంలో ని ఎంపీడీవో కార్యాలయం వద్ద గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె ఆదివారానికి 18వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. ఈనెల 27న తలపెట్టిన కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రామపంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమ్మెలో కాసర్ల స్వప్న రెడ్డి, నర్సింగ్ శీను, పొన్న అంజయ్య, పాలడుగు బాలకృష్ణ, వినోద్, యాదమ్మ, వెంకటయ్య, కత్తుల శీను తదితరులు పాల్గొన్నారు.

తిప్పర్తిలో...

మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, జీఓ నెం.60 ప్రకారం 19,500 రూపాయల కనీస వేతనం ఇవ్వాలని సీఐటీయూ తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్, నాయకురాలు మంత్రాల మంగమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం తిప్పర్తి



తిప్పర్తిలో..

మండలం ఎంపీడీవో ఆఫీస్ ముందు గ్రామపంచాయతీ కార్మికులు కండ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ తిప్పర్తి మండల అధ్యక్ష, కార్యదర్శులు కంచర్ల జానయ్య, పాలడుగు చంద్రయ్య, మైనం మల్లయ్య, మరియమ్మ పీరయ్య, పరమేష్, వెంకన్న, చిట్టిమల్ల బిక్షం, నర్సింహ, లాలు, పర్షరాములు, హుస్సేన్, హిమాం, అంజయ్య, పీ.సైదులు, లచ్చయ్య, పీ. చంద్రయ్య, యాదయ్య, ఎంకమ్మ ప్రమీల, అంజమ్మ, వెంకటమ్మ, మరియమ్మ నాగరాజు, ఏసు, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు రక్షణ కల్పించాలి

- మహిళా కూలీల జిల్లా కన్వీనర్

దండంపల్లి సరోజ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

బీజేపీ రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు రక్షణ లేకుండా పోయిందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజ ఆవేదన వ్యక్తం చేశారు.ఆదివారం నల్లగొండ పట్టణంలోని 11వ వార్డులో మణిపూర్‌లో మహిళలపై జరిగిన అమానుషాలను నిరసిస్తూ ప్లే కార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సరోజ మాట్లాడుతూ బీజేపీ తన మతోన్మాద విధానాలతో కులాల, జాతుల మధ్య చిచ్చుపెట్టి ఒక వర్గం వారు మరో వర్గంపై దాడులు చేస్తూ కించపరిచే విధంగా రెచ్చగొట్టారని ఆరోపించారు. ఇలాంటి సంఘటనలు పునరావత్వం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీలు దాసర్ల యాదమ్మ,



నల్లగొండలో....

బోయపల్లి సరిత, దండెంపల్లి జానమ్మ, చిత్తలూరి రజిత, కూటికంటి జానమ్మ, కలమ్మ పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

తిప్పర్తిలో....

మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న నగ్న ఊరేగింపులు, అత్యాచారాలు, హత్యలు, మత ఘర్షణలకు కేంద్ర ప్రభుత్వం అడ్డుకట్ట వేసి తక్షణమే అక్కడ శాంతి నెలకొలపాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేసింది. ఆదివారం తిప్పర్తిమండల కేంద్రంలో సీపీఐ(ఎం), ఐద్వా, సీఐటీయూ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) తిప్పర్తి మండల కార్యదర్శి మన్యం బిక్షం, సీఐటీయూ మండల కన్వీనర్ భీమగాని గణేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల నాయకురాలు జంజరాల ఉమా, మహిళా సంఘం నాయకురాలు మంత్రాల మంగమ్మ, భార్గవి, సీఐటీయూ నాయకులు కంచర్ల జానయ్య పాలడుగు చంద్రయ్య, చిట్టిమళ్ళ బిక్షం, పీరయ్య, వెంకటమ్మ ప్రమీల, బుజ్జమ్మ మర్తమ్మ,



తిప్పర్తిలో....

వజ్రమ్మ, సైదమ్మ, డివైఎఫ్ఐ మండల నాయకులు దొంగరి నవీన్, పరమేష్ వెంకన్న నాగరాజు, సైదులు, శివ రాజు, శాంతాబాబు, శేషగిరిరావు, లచ్చయ్య, ఆనందం, పరశురాములు, వెంకన్న లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

25న ఉమ్మడి జిల్లా ఉద్యోగ సదస్సు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఈనెల 25న నల్లగొండలో ఉమ్మడి జిల్లా ఉద్యోగ సదస్సు నిర్వహిస్తున్నామని, ఈ సదస్సుకు రాష్ట్ర టీఎన్జీఎస్ యూనియన్ అధ్యక్షులు మామిళ్ళ రాజేందర్, ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్లు హాజరవుతున్నారని టీఎన్జీఎస్ జిల్లా అధ్యక్షులు శ్రావణ్ కుమార్ తెలిపారు. ఆదివారం టీఎన్జీఓఎస్ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగుల సమస్యలను త్వరగా పరిష్కారం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగ సభను జయప్రదం చేయడానికి ఉద్యోగులు ఉమ్మడి జిల్లా నుంచి కదిలి రావాలని పిలుపునిచ్చారు. నూతన జిల్లాలలో ఉద్యోగుల సంఖ్యను పెంచాలి. ప్రమోషన్లు బదిలీలను వెంటనే అమలు చేయాలని తదితర విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా కార్యదర్శి కాంచనపల్లి కిరణ్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చేపూరి నరసింహచారి, వెల్లంకి మాధవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగిళ్ల మురళి, జిల్లా సహాధ్యక్షులు కే.్యాకర్‌రావు, కోశాధికారి మేడి జయరావు, జిల్లా ఉపాధ్యక్షులు తిరునగరు రమాదేవి, జె.శేఖర్‌రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి వీ.భాస్కర్, పట్టణ అధ్యక్షుడు ఆకునూరి లక్ష్మయ్య, కార్యదర్శి సత్యనారాయణ, కోశాధికారి భీమనపల్లి దుర్గా, ట్రైబల్ వెల్ఫేర్ సూపరింటెండెంట్ మహమ్మద్ జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

నిందితులను శిక్షించాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

గత 80 రోజులుగా మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న అల్లర్లు మానవ హక్కుల ఉల్లంఘన, మహిళలపై దౌర్జన్యాలు జరగటం బాధాకరమని టాప్రా జిల్లా అధ్యక్షులు నూకల జగదీష్ చంద్ర, ప్రధాన కార్యదర్శి పందిరి శ్యాంసుందర్, గౌరవ అధ్యక్షులు కుకుడాల గోవర్ధన్, కోశాధికారి అబ్దుల్ ఖాదర్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కేంద్రం వెంటనే స్పందించి నిందితుల్ని కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు.

పరిశుభ్రతతోనే ఆరోగ్యం

- గ్రీన్ సిటీలో శ్రమదానం

నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలోని రవీంద్ర నగర్ కాలనీలలో గ్రీన్ సిటీలో ఆ కాలనీ ప్రజలు ఆదివారం శ్రమదానం చేశారు. కాలనీలో కంపచెట్లు పెరిగిపోయి, వర్షపు నీరు చేరి అధ్వానంగా



ఉండడంతో శుభ్రం చేయాలని మున్సిపల్ అధికారులకు పలుమార్లు విన్నవించుకున్న స్పందించకపోవడంతో కాలనీ ప్రజలు స్వచ్ఛందంగా ఆదివారం శ్రమదానం చేశారు. కాలనీలో ఉన్న కంపచెట్లను తొలగించి మురికి కుంటలను శుభ్రం చేశారు. ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించాలని, పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా ఉండవచ్చని మాజీ కౌన్సిలర్ భవాండ్ల పాండు కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు మోహన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, దేవోజి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో జీవో 58, 59 దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ, ప్రకాష్‌నగర్ కాలనీలో దరఖాస్తులను పరిశీలించి మాట్లాడారు. పట్టణ పరిధిలో మొత్తం 1,368 దరఖాస్తులు అందాయని, వీటి పరిశీలన కోసం ఐదుగురు తహసీల్దార్‌లను నియమించినట్లు తెలిపారు. విచారణ అనంతరం ప్రభుత్వ రుసుము చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు. విచారణ పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో చెన్నయ్య తహసీల్దార్‌లు వెంకటేశ్వర్లు, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-దేవరకొండ

బీఆర్ఎస్ సర్కార్ చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గులాబీ తీర్థం పుచ్చుకుంటున్నారని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన 6వ వార్డు బీజేపీ కౌన్సిలర్ చెన్నయ్యతోపాటు బీజేపీ, కాంగ్రెస్ పార్టీకి చెందిన 100మంది ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతీ కార్యకర్త క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసి దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అల్లంపల్లి నర్సింహ, మహమ్మద్ రైస్, పొన్నబోయిన సైదులు, ముడవత్ జయప్రకాష్ నారాయణ, మాజీ ఎంపీపీ రమావత్ వెంకట్రామ్, బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, నల్లగసు సత్యనారాయణ, బొడ్డుపల్లి కృష్ణ, గుడ్డేటి సత్యం, కేతవత్ రవీందర్, పొట్ట మధు, జమిర్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీ సెహగల్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి



నల్లగొండ కలెక్టరేట్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

స్వాతంత్ర పోరాటంలో పనిచేస్తూ 5 వేల మంది మహిళలని సైన్యంగా ఏర్పాటు చేసిన ఘనత లక్ష్మీ సెహగల్ ది అని, లక్ష్మీ సెహగల్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని యువతరానికి ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి పిలుపునిచ్చారు. ఆదివారం ఐద్వా ఆధ్వర్యంలో లక్ష్మీ సెహగల్ 11 వ వర్ధంతి సభను స్థానిక దొడ్డి కొమరయ్య భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో పనిచేస్తూనే ఐదువేల మంది మహిళా సైనికులను తయారు చేశారని, విదేశీ వస్తువులను బహిష్కరించి, మద్యపానాన్ని నిషేధించాలని ఉద్యమానికి నాయకత్వం వహించారని, డాక్టర్‌గా ప్రజలకు వైద్య సేవలు అందించారని ఆమె సేవలను కొనియాడారు. ప్రతి ఒకరు లక్ష్మీ సెహగల్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని భావి తరాలకు అవసరమైన ఉద్యమాలను నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ కార్యదర్శి భూతం అరుణకుమారి, నుషరత్, కల్పన, మౌనిక, గీత, రాణి, కవిత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : మిర్యాలగూడలో పట్టణంలోని బంగారుగడ్డలో ఐద్వా ఆధ్వర్యంలో కెప్టెన్ లక్ష్మీ



మిర్యాలగూడలో...

సెహగల్ 11వ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలగాని వరలక్ష్మి, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పాదూరి గోవర్ధన మాట్లాడారు. ప్రతి ఒక్కరు లక్ష్మీ సెహగల్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బంగారుగడ్డ అధ్యక్షురాలు కొరివి పుష్ప, కార్యదర్శి నేరెళ్ల కృష్ణవేణి,



నకిరేకల్‌లో...

ఐద్వా నాయకురాల్లు. ఉమా, అచ్చమ్మ వజ్రమ్మ, చైతన్య, మానస, జ్యోతి, కలమ్మ, ఎల్లమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : కెప్టెన్ లక్ష్మీ సెహగల్ జీవితం గొప్ప సందేశం అని ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు చెన్నబోయిన నాగమణి పేర్కొన్నారు. ఆదివారం నకరేకల్ పట్టణంలో లక్ష్మీ సేహగల్ వర్ధంతిని పురస్కరించుకొని ఐద్వా ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. స్వాతంత్ర ఉద్యమ పోరాటంలో లక్ష్మీ సేహగల్ పోరాడిన తీరును ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐద్వా ప్రతినిధులు పన్నాల శశికళ, బహు రోజు ఇందిరా, సుంకి మణమ్మ స్వరూప, రేణుక, మంజుల, రమణ, విజయ పాల్గొన్నారు.

విద్యారంగాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వం

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నరేష్,

శంకర్

నవతెలంగాణ-దేవరకొండ

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగం తీవ్ర నిర్లక్ష్యానికి గురైతుందని, విద్య అభివృద్ధికి నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ ఆరోపించారు. నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంఘర్షణ సైకిల్ యాత్ర ఆదివారం దేవరకొండకు వచ్చిన సందర్భంగా మాట్లాడారు. పాఠశాలలు తెరిచి నెల రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలకు నోట్ బుక్‌లు, యూనిఫామ్, పెట్టెలు,పెండింగ్ బిల్లులు విడుదల చేయలేదని విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ యాత్ర క్షేత్ర స్థాయిలో విద్యారంగ సమస్యలు



దేవరకొండ

పరిష్కారం కోసం జిల్లా వ్యాప్తంగా వర్షాన్ని సైతం లెక్కచేయకుండా సాగుతుందని తెలిపారు. క్షేత్ర స్థాయిలో స్థితిగతులు తెలుసుకోని జిల్లా అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామని తెలిపారు. లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు రమావత్ లక్ష్మణ్, బుడిగ వెంకటేష్, రేణుక, కోర్ర సైదానాయక్, రవిందర్, జగన్, రవి, అనిల్, వీరన్న, సాయి, సంపత్, చంద్, నవదీప్ శ్రవణ్, రాహుల్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : విద్యారంగ సమస్యలను పట్టించుకోవడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన సంఘర్షణ సైకిల్ యాత్ర ఆదివారం కొండమల్లేపల్లికి చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రమాత లక్ష్మణ్ నాయక్, సహాయ కార్యదర్శి కుర్ర సైదా నాయక్, బూడిద వెంకటేష్, కే.రమేష్, రవీందర్, జగన్, వీరన్న, సంపత్, శంకర్, సాయి, రవి, తరుణ్, రాహుల్, శ్రవణ్, చందు, ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

మహిళలపై లైంగికదాడికి పాల్పడిన వారిని శిక్షించాలి

నవతెలంగాణ-నకిరేకల్

మణిపూర్‌లో మహిళలపై అత్యాచారానికి పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి అంబటి చిరంజీవి డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో మణిపూర్ మహిళా ఘటనను నిరసిస్తూ సమావేశం నిర్వహించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మైనారిటీ ప్రజలపై మత దురహంకార దాడులు చేస్తుందన్నారు. హిందూవులు తప్ప ఈ దేశంలో ఇతర మతస్తులు, దళితులు, ఆదివాసీలు, కమ్యూనిస్టులు, ప్రగతిశీల మేదావులు, ప్రజా సంఘాల పై కక్ష్య పూర్వకంగా వ్యవహరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇవి దేశ విద్రోహకరమైన విధానాలలో భాగమన్నారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి సోమయ్య, మామి డోజు వెంకన్న, అంబటి నర్సయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

వీడీఎస్ ఆధ్వర్యంలో ఫ్యాషన్ డిజైనింగ్ కోర్స్

నవతెలంగాణ-దేవరకొండ

వీడీఎస్ ఆధ్వర్యంలో ఈఎస్ఎస్‌వీవై కన్‌స్ట్రక్షన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారంతో ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సును ఆదివారం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి సూపర్డెంట్ రాములు నాయక్, డిప్యూటీ స్టేట్ టాక్స్ ఆఫీసర్ టీ.వెంకటేశ్వర్లు ప్రారంభించారు. మహిళలు ఈ కోర్సులు సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలన్నారు. ఈ కోర్సులు 40 మంది మహిళలు శిక్షణ పొందనున్నారు. ఈ కార్యక్రమంలో వీడీఎస్ సం స్థ ఫౌండర్ డాక్టర్ రామయ్య, చక్రవర్తి, ఏడుకొండలు, నాగేష్‌రెడ్డి, సుందర్రావు, సిహెచ్. ప్రవీణ్, పీ.నాగేంద్ర, ఎల్. భాష, రాజు, తదితరులు పాల్గొన్నారు.




సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-నకిరేకల్

వికలాంగుల పెన్షన్‌ను రూ.3016 నుండి రూ.4016 లకు పెంచుతూ సీఎం కేసీఆర్ జీవో జారీ చెయ్యడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో వికలాంగుల సమక్షంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. క్యాంపు కార్యాలయంలో బాణసంచా కాల్చి హర్షం వ్యక్తం చేశారు. వికలాంగులతో కలిసి అల్పాహారం చేశారు.

ఎమ్మెల్యే చిరుమర్తి పరామర్శ : మండలంలోని మండలాపురం గ్రామ శాఖ అధ్యక్షుడు ఎర్పుల సైదులు మాతృమూర్తి అనారోగ్యంతో మృతి చెందింది. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలోని పదో వార్డుకు చెందిన కందాల మోహన్‌రెడ్డి మృతి చెందడంతో మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



మృతుని కుటుంబసభ్యులకు బియ్యం అందజేత

నవతెలంగాణ-నూతనకల్



మండలపరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన పంతం వెంకన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.ఆదివారం మృతుని పదవ తరగతి 1987-88 బ్యాచ్ చెందిన పూర్వ విద్యార్థి మిత్రులు కుటుంబసభ్యులను పరామర్శించి బియ్యం, రూ.10500 ఆర్థికసాయం అందజేశారు .ఈ కార్యక్రమంలో సుర్కంటిచంద్రారెడ్డి, బయ్యరవి, ఉయ్యాల ప్రసాద్, సైరెడ్డి సరోజ, పంతం వెంకన్న, భూరెడ్డి సంజీవరెడ్డి, యాస పుల్లారెడ్డి,తొట్ల నర్మిల, కొత్తపల్లి సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎస్ఐ నర్సింగ్ వెంకన్నగౌడ్‌కు సన్మానం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలానికి నూతన ఎస్ఐగా వచ్చిన నర్సింగ్ వెంకన్నగౌడ్‌ని బీఎస్పీ నాయకులు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ నాయకుడు రణపంగ శ్రవణ్, బహుజన సమాజ్ పార్టీ సోషల్ మీడియా ఇన్‌చార్జి రణపంగ రాజేష్, సైదులు, చందు పాల్గొన్నారు.



మణిపూర్ ఘటనకు కారకులైన వారిని శిక్షించాలి

- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాములు

నవతెలంగాణ-సూర్యాపేట

కొద్ది రోజులుగా మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న అల్లర్లు,మూక దాడులు, మహిళలపై అరాచకాలను ఖండిస్తున్నామని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సీహెచ్.రాములు అన్నారు.టీఎస్‌యూటీఎఫ్ సూర్యాపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో మణిపూర్ ఘటనకు వ్యతిరేకంగా ఆదివారం స్థానిక వాణిజ్య భవన్ సెంటర్‌లో నిరసనర్యాలీ చేపట్టారు.ఈ సంఘీభావర్యాలీని ఆయన ప్రారంభించి మాట్లాడారు.మణిపూర్ రాష్ట్రంలో గిరిజన తెగల మధ్య జరిగినటువంటి అల్లర్లకు కారణమైన వారిని, యువతులపై జరిపిన దాడులకు కారకులైన వారిని వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు.ఆ రాష్ట్రంలో శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్‌కుమార్, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు జే.యాకయ్య, సీఐటీయూ జిల్లా



కోదాడలో...

ప్రధాన కార్యదర్శి రాంబాబు,డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు నర్సింహారావు, జిల్లా కార్యదర్శి బి.పాపిరెడ్డి, ఎస్.సోమయ్య, వి.రమేష్,జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు పల్లెఅనిల్‌కుమార్, చిలక రమేష్, ఎస్.సాంబయ్య, జిల్లా పీఓటీటీ కన్వీనర్ డి.లాలు, అకాడమిక్ కన్వీనర్ ఆర్.శ్రీను,సోషల్ మీడియా కన్వీనర్ డి శ్రీనివాసచారి ,వివిధ మండలాల బాధ్యులు సీహెచ్.సోమయ్య ఆర్.రమేష్, ఏ



సూర్యాపేటలో...

సీనయ్య,వెంకటేశ్వర్లు, రాంజీ,ఆనంద్, ఆంజనేయులు ఉదయ్‌భాస్కర్, పూర్ణాచారి, చందు,ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా మణిపూర్ గిరిజన మహిళలపై అమానుషంగా వివస్త్రను చేసి ఊరేగించి అత్యాచారం చేసిన కిరాతకులను కఠినంగా శిక్షించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.స్థానిక సీఐటీయూ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ఎం.రాంబాబు, ఉపాధ్యక్షురాలు చెరుకు యాకలక్ష్మీలతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఈనెల .24 న సీఐటీయూ అధ్వర్యంలో అన్ని మండలాల్లో నిరసన ప్రదర్శనలు చేయాలని కోరారు.

దేశంలో కొనసాగుతున్న నిరంకుశ పరిపాలన

తుంగతుర్తి : మణిపూర్ ఘటన యావత్ భారతదేశాన్ని,ప్రపంచాన్ని నివ్వెరపోయేలా చేసిందని,దేశంలో మహిళలకు రక్షణలేకుండా పోయిందని, నిరంకుశ పరిపాలన కొనసాగుతుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు విమర్శించారు.ఆదివారం మణిపూర్ ఘటనకు నిరసనగా మండలకేంద్రంలో ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు వందమందికి పైగా చనిపోయారని, 300 మందికి పైగా గాయపడ్డారన్నారు.10,000 సైన్యం మోహరించిన దారుణాలు చోటు చేసుకోవడంలో అంతర్యం ఏంటని ప్రశ్నించారు.మణిపూర్‌లో జరిగిన ఘటన యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్,నూతనకల్ మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి, ఓరుగంటి అంతయ్య, యాదగిరి,ఎల్లయ్య, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్: మణిపూర్ లో మహిళలపై జరిగిన సంఘటన దేశం సిగ్గుపడేలా ఉందని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి పిల్లుట్ల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పట్టణంలో మణిపుర్‌లో మహిళలపై జరిగిన సంఘటనకు నియోజకవర్గ క్రైస్తవ పాస్టర్లు నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొని సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సాలె చంటి, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కాంపాటి శ్రావణ్ కుమార్, నడిగూడెం మండల అధ్యక్షుడు శ్యామ్, పట్టణ అధ్యక్షుడు షేక్ అజార్ బాబా, నియోజకవర్గ నాయకులు యరసాని కృష్ణ యాదవ్, వెంకటేష్, రవి, తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్:మణిపూర్‌లో క్రైస్తవులకు రక్షణ కల్పించి శాంతిని నెలకొల్పాలని జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ వీ.ఏసయ్య అన్నారు. ఆదివారం పట్టణంలో ప్రధాన రహదారిపై మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవులపై జరిగిన దాడులను నిరసిస్తూ నియోజకవర్గ యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ


తుంగతుర్తిలో...

నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం అధ్యక్షులు జీఆర్ అబ్రహం, సామిల్, సుదర్శనం, మున్సిపాలిటీ క్రిస్టియన్ కోఆప్షన్ సభ్యులు వంటపాక జానకి ఏసయ్య ఆరు మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.



దేశంలో శాంతి లేదు

- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

నవతెలంగాణ-మఠంపల్లి

దేశంలో అశాంతి నెలకొందని, శాంతి లేదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, దీరావత్ రవినాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో వారు మాట్లాడారు. మణిపూర్‌లో గిరిజన తెగల మధ్య జరుగుతున్న ఘర్షణలను నివారించడంలో కేంద్ర ప్రభుత్వం, మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైయ్యాయని విమర్శించారు. రానున్న ఎన్నికలలో లౌకిక ప్రజాస్వామ్య పార్టీలను ఐక్యం చేసి మోడీ సర్కార్ డబుల్ ఇంజన్ ఫీజులు తీస్తామని హెచ్చరించారు. యూనిఫామ్ సివిల్ కోడ్ బిల్లు పెట్టి దేశంలో అంతర్గతంగా మత ఘర్షణలు సృష్టించి ఓటు బ్యాంకు రాజకీయాలు చేయాలని బీజేపీ, ఆర్ఎస్ఎస్ ప్రయత్నిస్తున్నాయన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మాలోతు బాలునాయక్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్య పాండునాయక్, సీనియర్ నాయకులు ఎస్.జగన్ మోహన్‌రెడ్డి, ఎస్డీ.రన్ మీయా, జాల తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.



అయ్యప్పస్వామి దేవాలయ కమిటీ రద్దు

- ఆగస్టు 13న నూతన కమిటీ ఏర్పాటు

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ రద్దు చేస్తున్నామని, ఆగస్టు 13 న నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఐదుగురు సభ్యులతో కమిటీ పేర్కొంది.ఆదివారం స్థానిక శబరినగర్ నందు గల అయ్యప్ప స్వామి ఆలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఐదుగురు సభ్యుల కమిటీ విలేకర్లతో వివరాలు వెల్లడించింది.ఆగస్టు 13 న నూతన కమిటీ ఏర్పాటు చేస్తామని పేర్కొంది.కొత్త కమిటీ ఏర్పడిన తరువాత పూర్తి స్థాయిలో ఆడిట్ జరుగుతుందని, ఆలయంలో కరోనా సందర్భంగా ఆడిట్ జరగలేదని, ప్రస్తుతం 2017-18 సంవత్సరానికి గాను రశీదు పుస్తకాలు,జమ ఖర్చులు లెక్కించడం జరిగిందని కమిటీ సభ్యులు రాధాకృష్ణ తెలిపారు.ఆలయ ట్రస్ట్ సభ్యులు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్టు తెలిపారు.లయంలో జరిగిన జమ ఖర్చులలో రూ.5 లక్షలు తేడా ఉన్నట్టుగా గుర్తించామని, ఆర్థిక వ్యవహారాలు చూసిన ప్రధాన కార్యదర్శి పయిడిమర్రి కేశవులు ఆ డబ్బును చెల్లించాలని తీర్మానం చేశామని చెప్పారు.ప్రస్తుత ఆలయ కమిటీని రద్దు చేశామని తెలిపారు.నూతన కమిటీని ఆగస్టు 13న ఎన్నుకుంటామన్నారు.ప్రస్తుత కమిటీ రెండేండ్ల వరకు పోటీ చేయడానికి వీల్లేదన్నారు.ఆలయంలో దాతలు ఇచ్చిన వస్తువులను పరిశీలించామన్నారు.అంతా సక్రమంగా ఉందని తెలిపారు.నూతనంగా సభ్యత్వాలు ఇవ్వాలని పలువురు భక్తులు ఆందోళన వ్యక్తం చేశారు.తాము అయ్యప్పస్వామి సేవలో అనేక ఏండ్ల నుండి పని చేస్తున్నామని, తమకు సభ్యత్వం ఇవ్వాలని ఆందోళన వ్యక్తం చేశారు.పోలీసుల బందోబస్తు నడుమ ప్రస్తుత ట్రస్టు సభ్యులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పలువురు ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.



దండుమైసమ్మను దర్శించుకున్న మంత్రి

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

మండలపరిధిలోని నెమ్మికల్‌లో శ్రీ దండు మైసమ్మ తల్లి దేవస్థానాన్ని ఆదివారం రాష్ట్ర మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు.ఆలయంలో మంత్రి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అధికారి కుషలయ్య మంత్రి దంపతులకు సాదరంగా ఆహ్వానించారు.గర్భగుడిలో అర్చన చేయించి పట్టు శాలువాలతో సత్కరించారు.స్థానిక బీఆర్ ఎస్ నాయకులు బెల్లంకొండ యాదగిరి, కృష్ణారెడ్డి, ముత్తయ్య, సైదులు, ప్రతీప్‌రెడ్డి స్థానిక నాయకులు మంత్రికి స్వాగతం పలికారు.అనంతరం మంత్రి జగదీశ్‌రెడ్డి వరంగల్‌కు వెళ్లారు.

బీఆర్ఎస్ గెలుపునకు ఢోకా లేదు

- సీఎంగా హ్యాట్రిక్ సృష్టించబోతున్న కేసీఆర్
- రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

రానున్న ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ గెలుపు నల్లేరు మీద నడకేనని రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి స్పష్టం చేశారు.ఇప్పటికే ఓటరు బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని డిసైడ్ అయ్యారని ఆయన చెప్పారు.తాజాగా పట్టణాభివృద్ధికి మంజూరు చేయించిన రూ.30 కోట్ల నిధులను ప్రియారిటీ వారీగా ఎక్కడెక్కడ వెచ్చించాలి అనే అంశంపై ఆయన ఆదివారం స్థానిక 16 వ వార్డులో పరిశీలించారు.అభివృద్ధిపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోందని,ఆ దిశగా ఫలితాలు రాబోతున్నాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ప్రాధాన్యాతా క్రమంలో మంజూరైన నిధులను వినియోగించుకునే క్రమంలో ఆ వార్డు పరిధిలోని రహదారులను పరిశీలించారు.మంత్రి రాకను తెలుసుకున్న వార్డు పరిధిలోని ప్రజలు మంత్రి జగదీశ్‌రెడ్డికి పెద్దఎత్తున స్వాగతం పలికారు.కాలనీల వారీగా సమస్యలను అడిగి తెలుసుకున్న మంత్రి పట్టణాభివృద్ధికి ముందెన్నడు లేని రీతిలో రూ.1390 కోట్లు ఖర్చు చేశామని వెల్లడించారు.దానికి తోడు తాజాగా రూ.30 కోట్లు మంజూరు



చేయించామన్నారు.ఆ నిధులతో రహదారుల నిర్మాణాలకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్టు తెలిపారు.ఏ ఒక్క కాలనీని అంతర్గత రహదారులను విస్మరించకుండా ప్రాధాన్యాతా క్రమంలో నిధులు మంజూరు చేయించి పట్టణాభివృద్ధికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణమ్మ, వైస్‌చైర్మెన్ పుట్ట కిశోర్,గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్,కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పోరాట ఫలితమే వికలాంగులకు పింఛన్ పెంపుదల



నవతెలంగాణ-సూర్యాపేట

కింది స్థాయిలో వికలాంగుల వ్యతిరేకతతో పాటు వికలాంగుల పింఛన్ పెంచడం కోసం కాంగ్రెస్ చేసిన పోరాట ఫలితంగానే కేసీఆర్ పెన్షన్ పెంచారని టీపీసీసీ వికలాంగుల విభాగం చైర్మెన్ ముత్తినేని వీరయ్య అన్నారు.ఆదివారం కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.బడ్జెట్‌లో 5 శాతం వికలాంగులకు రావాలని చట్టం చెబుతుందన్నారు.అదేవిధంగా పెండింగ్‌లో రూ.10వేల కోట్లు ఉన్నాయని పేర్కొన్నారు.రూ.16,025 ఇవ్వాల్సి ఉండగా రూ.4 వేలు మాత్రమే ఇస్తున్నారని విమర్శించారు.2011 జనాభా లెక్కల ప్రకారం 10లక్షల మంది వికలాంగులు ఉన్నారని తెలిపారు.ప్రస్తుతం మరో 3 లక్షల మంది వికలాంగులు పెరిగి 13 లక్షలు మంది తెలంగాణ వికలాంగులుగా ఉన్నారని చెప్పారు.పేరుకే సదరన్ క్యాంపులని సర్టిఫికెట్లు మాత్రం ఇవ్వడం లేదన్నారు.కేసీఆర్ కు మానవత్వం ఉంటే వికలాంగుల సంఖ్య ఎంత ఉందో లెక్క తీయాలని డిమాండ్ చేశారు.ఒకటవ తేదీన పెన్షన్‌ను మూడు నెలలకు ఒకసారి ఇచ్చి వికలాంగులకు అన్యాయం చేస్తున్నారని ధ్వజమెత్తారు.అంగవైకల్యం ఉన్న వ్యక్తులకు తాత్కాలిక సర్టిఫికేట్ ఇచ్చి సగానికి పైగా పెన్షన్ తొలగిస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్, వరంగల్ వికలాంగుల హాస్టళ్లలో పని చేస్తు ఆత్మహత్య చేసుకున్న వారికి రూ.10లక్షలు ఇస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి మాట తప్పారని పేర్కొన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు యండి అంజద్‌అలీ, కాంగ్రెస్‌జిల్లా కార్యదర్శులు నాగుల వాసు,అక్కినపల్లి జానయ్య, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి కుందమల్ల శేఖర్, కాంగ్రెస్ జిల్లా సేవాదల్ చీఫ్ ఆలేటి మాణిక్యం,ఐఎన్‌టీయూసీ పట్టణఅధ్యక్షుడు వల్దాసు శ్రీను(రెబల్), జిల్లా నాయకులు గార్లపాటి వెంకట్‌రెడ్డి,గడ్డం వెంకన్న, రెడ్‌హౌస్ ఇన్‌చార్జి గొట్టిముక్కుల నరేందర్‌నాయుడు, మైనారిటీ సెల్ పట్టణ అధ్యక్షుడు గౌస్‌ఖాన్,ఎస్సీసెల్ పట్టణఅధ్యక్షుడు పిడమర్తి రాజు,యువజన కాంగ్రెస్ నాయకులు అబ్బాస్, గొట్టిముక్కుల బంటి,లేళ్ళ సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఎస్సారెస్పీ కాలువల ద్వారా నీటిని విడుదల చేయాలి

నవతెలంగాణ-నాగారం

ఎస్సారెస్పీ కాలువల ద్వారా నీటిని విడుదల చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కడియం కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం నాగారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అకాల వర్షాలకు రైతులు నార్లు పోసారని అవి నీరు లేక ఎండిపోతున్నాయన్నారు. కాల్వ నీటి ద్వారా ఆధారపడిన రైతులకు వెంటనే నీటిని విడుదల చేసి వారికి ఉపశమనం కలిగించాలని సూచించారు. లేనిపక్షంలో రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. వెంటనే ప్రభుత్వం కాలువలు ద్వారా నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సీఐటీయూ మండల నాయకులు గుడిపూడి వెంకటేశ్వర్లు, తంగేళ్ల వెంకన్న, సైదులు, రాములు, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



జీపీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

18 రోజులుగా తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేయాలని సమ్మె చేస్తున్న జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు. ఆదివారం జీపీ కార్మికుల సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. శనివారం రాష్ట్ర పంచాయతీ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు జేఏసీ నాయకులు, జేఏసీ చైర్మెన్ పాలడుగు భాస్కర్, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డిలతో సమ్మె విరమించండి, సమస్యలు తర్వాత పరిష్కారం చేస్తామని చెప్పడం సరైనది కాదన్నారు. వర్ష కాలంలో గ్రామంలో పారిశ్యుద్ధ సమస్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. మల్టిపరపస్ విధానం రద్దు చేసి, వేతనాలు పెంచే వరకు పోరాటం ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు ధనియాకుల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు రణపంగ వెంకన్న, విజయ్, లింగమ్మ ,దీవెన, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ జన్మదినోత్సవాన్ని విజయవంతం చేయాలి

నాగారం :పరిశ్రమలశాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన కార్యక్రమం నేడు నాగారం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న నేపథ్యంలో కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కల్లెట్ల పల్లి ఉప్పలయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.



జీజేఆర్ కప్ క్రీడాకారులకు బహుమతులు ప్రదానం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని నారాయణగూడెం గ్రామంలో జీజేఆర్ కప్ క్రీడా పోటీలలో పాల్గొన్న ప్రతి క్రీడాకారులకు మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి గోడ గడియారాలు బహుమతులుగా పంపగా వాటిని పీఏసీఎస్ చైర్మెన్ నాతాల జానకిరాంరెడ్డి, గ్రామ సర్పంచ్ మండలి మల్లయ్యతో కలిసి ఆదివారం పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు మామిడి నాగయ్య, ఉపసర్పంచ్ తారకమ్మ జానకిరాములు, నాయకులు రూపని శ్రీను, దాసరి రాములు, క్రీడాల వాలంటీర్ సైదిరెడ్డి, దాసరి లింగయ్య వార్డు సభ్యులు ఆరే సతీష్‌రెడ్డి, నిమ్మల ప్రవీణ్, గ్రామస్థులు నాగయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మె

చివ్వెంల: మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ముందు కొనసాగుతున్న గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె 18వ రోజు చేరుకుంది.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది కృష్ణానాయక్, మోహన్, సురేష్, నాగ, శ్రీను,రాంబాబు,శంకర్, రవి, రాణి, గోపాల్, ఈదయ్య, పూలమ్మ, ప్రసాద్, భద్రు, లింగయ్య, మంగ, వెంకులు, లాలి, భిక్షం తదితరులు పాల్గొన్నారు.



పేదింటి బిడ్డకు పెద్దకష్టం

- ప్రాణగండంలో చిన్నారి
- ఆపన్న హస్తం కోసం ఎదురు చూపు

నవతెలంగాణ-కోదాడరూరల్

పేదింటి బిడ్డకు పెద్ద కష్టం వచ్చింది. ఆడుతూ పాడుతూ తిరగాల్సిన వయసులో ప్రాణాపాయ స్థితిలో విలవిల్లాడుతుంది. పట్టణ పరిధిలోని బాలాజీనగర్‌లో వెంకన్న హమాలి కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. తన ఐదేళ్ల కుమార్తె భవిత కాలేయ వ్యాధితో ప్రాణాపాయస్థితిలో కొట్టుమిట్టాడుతుంది. గత రెండేళ్లుగా కాలేయ వ్యాధి ఉండడంతో చిన్నారిలో ఎదుగుదల లేదు. 5 ఏండ్ల వయసు ఉన్నా ఇంకా ఏడాది చిన్నారిగానే ఉంది. తొలుత తల్లి తండ్రులు వ్యాధి నిగమనించ లేదు. ఇటీవల పొట్ట ఉబ్బడం, చిన్నారి ఆయాస పడుతుండడంతో హైదరాబాద్‌లోని వైద్యుల వద్దకు తీసుకెళ్లారు. వైద్యులు పరీక్షించి కాలేయ మార్పు చేయాలని, అందుకు 30 లక్షల ఖర్చు అవుతుందని చెప్పారు. అంత స్థోమత లేక రెక్కాడితే డొక్కాడని ఆ పేద దంపతులు కన్న పేగును కాపాడు కోవడానికి తల్లడిల్లుతున్నారు. దీనితో వెంకన్న శైలజ దంపతులు ఆపన్న హస్తం కోసం



ఎదురుచూస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఆ చిన్నారిని సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.



బోనాల పండగ వేడుకలు

నవతెలంగాణ-చిలుకూరు

బోనాల పండుగను మండల కేంద్రంలో ఆదివారం మహిళలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఉన్న మహిళలు ముత్యాలమ్మ దేవాలయం దగ్గర అమ్మవారిని పసుపు కుంకుమలతో బోనాలను అమ్మవారికి అందజేశారు.



గంగమ్మ తల్లి బోనాల పండుగ

నవతెలంగాణ-చింతలపాలెం

మండల కేంద్రంలో ఆదివారం గంగమ్మ తల్లి బోనాల కార్యక్రమాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం నుంచి గంగమ్మ తల్లి కమిటీ ఆధ్వర్యంలో ఇంటికో బోనం నెత్తిన ఎత్తుకుని ఊరేగింపు నిర్వహించారు. ఆట పాటలతో, డప్పు చప్పుళ్లతో ఊరేగింపుగా వెళ్లిన మహిళలు, యువకులు ఊరు బయట ఉన్న గంగమ్మ తల్లి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, మహిళలు, యువకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నీటికుంటను తలపిస్తున్న బుడిగజంగాలకాలనీ



ఆలేరుటౌన్ : ఆలేరు పట్టణంలోని బుడిగజంగాల కాలనీ నీటికుంటను తలపిస్తుందని కాంగ్రెస్ నాయకులు మోతె వెంకటేశ్ ఆరోపించారు.ఆదివారం ఆయన మాట్లాడుతూ బుడిగజంగాలకాలనీలో డ్రయినేజీ వ్యవస్థ లేకపోవడంతో వర్షం నీరొచ్చి ఇండ్ల మధ్య చేరిందన్నారు. కాలనీ బురదమయంగా మారిందన్నారు.వీధుల్లోకి వస్తున్న డ్రయినేజీ కారణంగా కాలనీలోని ప్రజలకు, ఏకశిల పాఠశాలకు వెళ్లే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నార న్నారు.ఆయన వెంట కాలనీవాసులు రామయ్య, లక్ష్మయ్య, తిరుపతమ్మ ఉన్నారు.

వీఆర్ కళాశాలలో రక్తదాన శిబిరం

నవతెలంగాణ-ఆలేరు టౌన్

భజరంగ్ యూత్ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆలేరు పట్టణంలో ఆదివారం వీఆర్ కళాశాల ఆవరణలో రక్తదాన శిబిరం నిర్వహించారు.టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదాన శిబిరానికి ఎమ్మెస్ఎన్ బ్లడ్‌బ్యాంక్ సెంటర్ సహకరించినట్టు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో యాదగిరి,ఎజాస్, నందరాజుగౌడ్, బాబా,మహేష్, శివ, సంతోష్, లోకేష్, శ్రీనివాస్, భాస్కర్, సందీప్, మహేష్, కిరణ్,మొరిగాడి వైకుంఠ, వెంకటేష్, శివ, సందీప్, గణేష్,బి.ఆంజనేయులు,ఎం.శివ,వంశీ, క్రాంతి, వినయ్,భానుచందర్, సాయి, శివ, సందీప్, వంశీ, శరత్‌సాయి, సందీప్, వంశీ, శరత్ పాల్గొన్నారు.

మణిపూర్ సీఎం రాజీనామా చేయాలి



●ఐద్వా జిల్లా కార్యదర్శిబట్టుపల్లి అనురాధ

నవతెలంగాణ-భువనగిరి

మణిపూర్‌లో ఆదివాసీ గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించి లైంగికంగా దాడి చేసి,హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని, మణిపూర్ ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక జిల్లాకేంద్రం,సింగన్నగూడెం చౌరస్తాలో ఐద్వా జిల్లా కమిటీ అధ్వర్యంలో మణిపూర్‌లో మహిళలపై జరుగుతున్న అకృత్యాలకు వ్యతిరేకిస్తూ నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యావత్ ప్రపంచం తలదించుకునే విధంగా మణిపూర్‌లో ఆదివాసీ గిరిజన మహిళలపై అత్యాచారాలు చేస్తూ నగ్నంగా ఊరేగింపులు చేస్తూ హత్యలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అక్కడ అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కనీసం నియంత్రించడం లేదని, పైగా మహిళపై దాడులకు ఊతమిస్తున్నారని విమర్శించారు.అల్లర్లకు కారణమైన ఇలాంటి ప్రభుత్వాన్ని వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం మౌనం వీడి భారత మాతల మాన,ప్రాణాలు కాపాడాలని విజ్ఞప్తి చేశారు.మోడీ అధికారంలోకొచ్చిన తర్వాత మహిళలపై లైంగిక దాడులు పెరిగాయని, నేషనల్ క్రైమ్ రిపోర్ట్ 2019 ప్రకారం ప్రతి 17 నిమిషాలకు ఒక మహిళపై లైంగిక దాడి జరుగుతుందని విమర్శించారు.వారిపై జరుగుతున్న దాడులకు బాధ్యత వహిస్తూ మోడీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కోశాధికారి కల్లూరి నాగమణి, ఎన్‌పీఆర్డీ జిల్లా కన్వీనర్ లలిత, ఐద్వా నాయకురాలు తేరాల బాలమణి, అంజమ్మ మణెమ్మ, కౌసల్య, సరిత, స్వప్న, రాగిని పాల్గొన్నారు.

సంస్థాన్‌నారాయణపురం: మణిపూర్ లో జరుగుతున్న మారణకాండను వెంటనే నిలిపివేయాలని, శాంతి భద్రతలను పునరుద్ధరించాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మండలంలోని అల్లందేవిచేరువు గ్రామంలో రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆపార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి మాట్లాడారు.మణిపూర్ రాష్ట్రంలో 80 రోజుల నుంచి మారణకాండ గృహదహనాలు చర్చిలు,ఆస్తులు తగలబెట్టడం, ఒక వర్గం వారిని టార్గెట్‌గా పెట్టుకుని 150 మందిని హత్య చేయడం వంటి పాశవిక చర్యలు జరుగుతున్నా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దారుణమన్నారు.మహిళలను నగ్నంగా ఊరేగింపు చేసి అత్యాచారం చేసి ఇద్దర్ని చంపిన ఘటన మానవతావాదుల్ని దిగ్భ్రాంతికి గురించి చేసిందన్నారు.15 రోజుల కింద కేంద్ర హోంశాఖ మంత్రి అమీత్‌షా వెళ్లి రాష్ట్రమంతా పర్యటించి చేతగాని దద్దమ్మలా తిరిగివచ్చారన్నారు.ఆ రాష్ట్రంలో హిందూ మతోన్మాదంతో ఇతర మతాల వారిపై యథేచ్ఛగా హింసకాండను కొనసాగిస్తున్నారన్నారు.ఒకవైపు మణిపూర్ మంటలు మండుతుంటే ప్రధాని విదేశాల్లో దిమ్మరిలాగా తిరుగుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు దోనూరు నిర్మల, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు



ఉప్పలపల్లి బాలకృష్ణ,గ్రామశాఖ కార్యదర్శి గంగాదేవి భిక్షపతి,వార్డుసభ్యులు గుండు జయమ్మ, డీవైఎఫ్ఐ నాయకులు గుండులింగస్వామి, చిరగోనిమారయ్య, గుండు వెంకటయ్య, దశరథ,శివయ్య, జెనిగలరాజు, గంగాదేవి పుష్పమ్మ,బద్దం అకిరానందరెడ్డి,గుండు ధనుష్,బద్దంనర్సిరెడ్డి ,రామాంజనేయులు,జంగయ్య, మైసయ్య, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.



ఆలేరురూరల్ :మణిపూర్‌లో ఆదివాసి మహిళలపై అత్యాచారానికి పాల్పడిన వారిని వెంటనే శిక్షించాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మామిడాల భిక్షపతి డిమాండ్ చేశారు.మండలంలోని టంగుటూరు గ్రామంలో పార్టీ సదస్సులో ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కళ్లెపు అడివయ్య, ఇక్కిరిసహదేవ్, కట్టసమరసింహారెడ్డి, మారుజోడు సిద్దేశ్వర్, గడ్డంనాగరాజు, శ్రీనివాస్,కుమారస్వామి,సిద్దులు, ప్రవీణ్,మధు, భాస్కర్, కుమార్, నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.



ఆలేరుటౌన్ : ఆలేరు పట్టణంలో ప్రగతిశీల మహిళా సంఘం, పీవైఎల్ ఆధ్వర్యంలో రైల్వే గేటు సెంటర్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో పీవైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడికుమార్, పీఓడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆర్.సీత, శ్రీకాంత్, బాలకృష్ణ, వెంకటేష్, శివ, కుమార్, శివకుమార్, కృష్ణ, రాము తదితరులు పాల్గొన్నారు.



భువనగిరిరూరల్ : మణిపూర్‌లో ఆదివాసీ గిరిజన యువతులపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఆలిండియా బంజారా సేవా సంఘ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కేతావత్ తిరుపతినాయక్, భువనగిరి పీఏసీఎస్ వైస్‌చైర్మెన కేతావత్ మహేందర్‌నాయక్ డిమాండ్ చేశారు.ఆలిండియా బంజారా సేవా సంఘ్ సభ్యులతో కలిసి భువనగిరి మండలం ఆకుతోటబావితండాలో కేంద్ర ప్రభుత్వంపై వ్యతిరేకంగా మోడీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలిండియా బంజారా సేవా సంఘ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతినాయక్, పీఏసీఎస్ వైస్‌చైర్మెన్ కేతావత్ మహేందర్‌నాయక్, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్,నాయకులు కేతావత్ రాజునాయక్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్, అంజయ్య, లక్ష్మణ్, శ్రీనివాస్, రాఘవులు, వినోద్‌కుమార్, పాండు, రాజు, భరత్, రాకేష్ పాల్గొన్నారు.



ఘనంగా టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఆలేరురూరల్

టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను మండలంలోని కొలనుపాక గ్రామంలో ఎంపీటీసీ ప్రశాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సోమేశ్వర ఆలయంలో పూజలు చేయించి అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య, ఎంపీపీ గంధమల్ల అశోక్,ఎంపీటీసీ సొంటెం కవిత, గ్రామ శాఖ అధ్యక్షులు విజేందర్‌రెడ్డి,ప్రధానకార్యదర్శి చాడరాజు, వార్డు సభ్యులు అమృతం బాలరాజు, రాజశేఖర్ నాయకులు మహేష్, నవీన్,కాటమరాజు, ఇమ్రాన్‌ఖాన్, వీరమల్లయ్య, జగతయ్య తదితరులు పాల్గొన్నారు.



ఆలేరుటౌన్ : టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి జన్మదిన పురస్కరించుకొని కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి బీర్ల ఐలయ్య జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.శాలువాతో ఘనంగా సన్మానించారు. శ్రీ యాదగిరి లక్ష్మీనర్సింహాస్వామి చిత్ర పటాన్ని బహూకరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు నీలంపద్మవెంకటస్వామి, యాదగిరి, మోతె వెంకటేశ్ పాల్గొన్నారు.అదేవిధంగా ఓష పూర్‌లోని పీఆర్‌ఆర్‌గార్డెన్‌లో చామలకిరణ్‌కుమార్‌రెడ్డి అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేశారు.ఆలేరు మాజీ ఎమ్మెల్యే కుడుదుల నగేశ్ హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి జనగామ ఉపేందర్‌రెడ్డి, ఎల్లాంల సంజీవరెడ్డి, జిల్లా,మండల స్థాయి నాయకులు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



ముస్తాబైన పీర్లు

నవతెలంగాణ-ఆలేరురూరల్

మండలంలోని తూర్పుగూడెం గ్రామంలో గ్రామ పంచాయతీ ముందు పీర్ల కొట్టంలో పీర్లను ముస్తాబు చేసి తొందరలోనే పీర్ల పండుగ చేయడానికి సిద్ధంగా ఉంచారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీశైలం, బండి నరేందర్ రాజు తదితరులు పాల్గొన్నారు.



ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

రామకృష్ణమఠం ఆధ్వర్యంలో ఆదివారం మండలకేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో గ్రామ ప్రజలకు ఉచిత వైద్య శిబిరం, విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం తరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.విద్యార్థులకు ఆటవస్తువులను అందజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ జయమ్మ,డాక్టర్ ప్రియమావధ,డాక్టర్ నిత్యానంద్,వాలంటీర్లు వేణు, నరేష్,బాలు,సుభాష్, విగ్నేష్ ,శ్రీకాంత్,నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.



యువకులకు క్రీడాసామగ్రి అందజేత

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని మర్యాల గ్రామంలో ఆదివారం రోజున గ్రామానికి చెందిన యువకులకు మాజీ సర్పంచ్ చీర సత్యనారాయణ క్రీడాసామగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు.క్రీడలు శరీర ధృఢత్వానికి దోహదపడతాయన్నారు.ఈ కార్యక్రమంలో గంగిశెట్టి చంద్రశేఖర్, పిడుగు జహంగీర్, చీరబాలకృష్ణ, శ్రవణ్‌యాదవ్, శ్రీకాంత్,బన్ని, గణేష్, వంశీ, చంటి పాల్గొన్నారు.



మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని జంగారెడ్డిపల్లిలో ఇటీవల అనారోగ్యానికి గురై శివరాత్రి ముత్యాలు, శివరాత్రి ఇద్దయ్య, ఈర్లపెల్లి శంకరమ్మపిసాటి మధుసూదన్‌రెడ్డి మృతిచెందడంతో వారి కుటుంబసభ్యులకు పైళ్ల ఫౌండేషన్ సౌజన్యంతో ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున ఆదివారం బీఆర్ఎస్ నాయకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శివరాత్రిఎల్లమ్మ, శివరాత్రి శ్రీనివాస్, బద్దం నర్సింహారెడ్డి, ఆలకుంట్లరాజు, శివరాత్రి వెంకటెష్, శివరాత్రి నర్సింహ, ఆలకుంట్లవెంకటేష్, శివరాత్రి వేణు,వరికుప్పల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

శ్రీ హరిహరపుత్ర అయ్యప్పకమిటీ సభ్యుల అన్నదానం

ఆలేరుటౌన్ : శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి, జన్మనక్షత్రం ఉత్తరనక్షత్రం పురస్కరించుకొని ఆలేరు పట్టణంలోని పోచమ్మ గుడి వద్ద కమిటీ సభ్యులు అన్నసంతర్పణ, కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మొరిగాడి వెంకటేశ్,ఆలేరు మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య,పుట్టమల్లేష్, ఆడెపుబాలస్వామి, పత్తివెంకటేశ్, దయ్యాల సంపత్, సిద్ధులు, నవీన్, రామూర్తి, నరేష్, జమాల్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పోచంపల్లిలో ఎమ్మెల్యే పర్యటన



నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

ప్రజాసంక్షేమం కోసం, గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తానని,అభివృద్ధి పనులు జాప్యం జరగకుండా త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం 5,6,11,12వ వార్డుల్లో పర్యటిస్తూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటూ వార్డులో జరిగిన సీసీ రోడ్డు పనులను, జరుగుతున్న అండర్‌గ్రౌండ్ డ్రయినేజీ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.9 ఏండ్ల కాలంలో పోచంపల్లి అనేక అభివృద్ధి పనులు చేపట్టామ న్నారు.అండర్‌డ్రయినేజీ పనులను నాణ్యతతో వీలైనంత త్వరలో పూర్తిచేయాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు.పోచంపల్లి పర్యటనను ముగించుకొని భువనగిరి పట్టణానికి వెళ్తుండగా మార్గమధ్యలో ఉన్న పోచంపల్లి పెద్దచెరువు ఇటీవల కురిసిన వర్షాలకు అలుగుపోస్తుండడంతో కారు దిగి చెరువును పరిశీలించారు.అక్కడే ఉన్న మత్స్యకారులతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మీ, మున్సిపల్ కమిషనర్ నర్సింహారెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-భువనగిరిరూరల్

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అధ్వర్యంలో ఉచిత లైసెన్స్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆ పార్టీ మండలఅధ్యక్షులు ఎల్లాంల జంగయ్యయాదవ్ కోరారు.ఆదివారం భువనగిరి మండలంలోని గౌసనగర్ గ్రామంలో ఆ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు గడసందుల కృష్ణ అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించలేక,నిరుద్యోగ భృతి ఇవ్వలేక చేతులెత్తేసిందన్నారు.ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేక, ప్రజలకు మొహం చూపించలేక సంక్షేమ పథకాలను అమలు చేయలేక, డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేక, దళితబంధు, రుణమాఫీ, మహిళలకు పావలావడ్డీరుణాలు, కేజీ టుపీజీ, గొర్రెల కాపరులకు గొర్రెలు ఇవ్వలేక,సకాలంలో బీసీలోన్స్, రేషన్‌కార్డులు, పింఛన్లు,ఖాళీస్థలాలకు రూ.3లక్షలు ప్రకటించి ఇప్పటికీ అమలు చేయకుండా కనీసం స్థానిక శాసనసభ్యులు వీటిపై కేంద్రీకరించడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కులవెంకటేశ్, మండల ఉపాధ్యక్షులు చుక్కస్వామి, మండలనాయకులు పాకవెంకటేశ్, చిరుతమల్లారెడ్డి, పాకమహేష్,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు మల్టీపర్పస్‌వర్కర్ విధానం రద్దు చేయాలి



●సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-భువనగిరి రూరల్

గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులకు మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని,కార్మికులను ప్రభుత్వం వెంటనే పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు.ఆదివారం భువనగిరి ఎంపీడీఓ కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె 18 రోజులు చేరుకున్న సందర్భంగా ఆయన సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరిపాండుతో కలిసి మాట్లాడారు.భువనగిరి మండలం కునూరులో 30 ఏండ్లుగా పనిచేస్తున్న కార్మికులకు నేటికీ రూ.3 వేలు మాత్రమే ఇస్తే కుటుంబం ఎలా గడుస్తుందని ప్రశ్నించారు.అనేక గ్రామాలలో వస్తున్న వేతనాలను పంచుకోమ్మని చెప్తున్నారని,ఇది సరికాదన్నారు.కనీసం పండుగ సెలవులు,ఆదివారం సెలవులు కూడా ఇవ్వడం లేదని విమర్శించారు.పారిశుధ్య సమస్యతో వర్షకాలంలో ప్రజలు అనారోగ్యాలకు గురయ్యే ప్రమాదం ఉన్నదన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయకార్యదర్శి మాయకృష్ణ,గ్రామపంచాయతీ కార్మిక సంఘం నాయకులు రెడ్డబోయినఐలయ్య,నాయకులు స్వామి, మచ్చగిరి,అనిత, బుజ్జమ్మ,అంజమ్మ,కోటేశ్,భిక్షపతి, శ్రీనివాస్, రామచంద్రం, శంకర్ పాల్గొన్నారు.

ఆలేరుటౌన్: జీపీ కార్మికుల సమ్మెపై సీఎం కేసీఆర్ మొండి వైఖరి విడనాడాలని డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి భువనగిరి గణేష్ అన్నారు.ఆదివారం గ్రామపంచాయతీ కార్మికుల 18 రోజులుగా చేస్తున్న సమ్మె ఉద్దేశించి ఈరోజు శిబిరాన్ని సందర్శించారు.జీపీ కార్మికులసమ్మెకు మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి



బోనగిరి గణేష్,వడ్డేమాన్‌విప్లవ్, మొరిగాడి మౌర్య మాదాని నవీన్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూరు: ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జీపీ కార్మికులు సమ్మె నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండలకన్వీనర్ బొట్ల గణేష్,జేఏసీ మండలచైర్మెన్ కొల్లూరు ఆంజనేయులు,పరమేశ్వర్ బోగారం, వీరస్వామి, మర్యాద యాదయ్య, ఆడెపుస్వామి, నర్సమ్మ పాల్గొన్నారు.



ఆలేరురూరల్ : జీపీ కార్మికుల సమ్మెకు వైఎస్ఆర్‌టీపీ మండల కార్యదర్శి కొంపెల్లి సందీప్ మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ అధ్యక్షుడు షేక్‌జానిమియా, పట్టణ కార్యదర్శి విజయ్, చింతలనవీన్, గంధమల్లధీరజ్, రాజు, జీపీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం కోఆప్షన్ సభ్యుల ఎన్నిక

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో ఆదివారం కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం నూతన కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక, సంఘం అధ్యక్షులు గనగాని శంకర్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.కో ఆప్షన్ సభ్యులుగా పట్టణానికి చెందిన పులిపలుపుల మహేష్, మొరిగాడి మల్లేష్‌ను ఎన్నుకున్నారు.డైరెక్టర్ల సమక్షంలో నియామకపత్రాలు అందజేశారు.శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గణగాని నర్సింహులు, ప్రధాన కార్యదర్శి మొరిగాడిబాలరాజు, డైరెక్టర్లు మొరిగాడి విద్యాసాగర్, గణగాని రాము,దూడల ప్రవీణ్, కో ఆప్షన్ సభ్యులు సీసాసత్తయ్య, గణగాని కిష్టయ్య పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-మోటకొండూర్

మండలంలోని తేర్యాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త బొంగు మల్లేష్ అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహాన్ని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య సందర్శించి నివాళులర్పించారు.కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆర్థికసాయం అందజేశారు.

నూతన కోర్టుభవనాల నిర్మాణానికి సహకరించాలని వినతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు, భువనగిరి పట్టణాలలో కోర్టు నూతన భవనాల నిర్మాణానికి సహకరించాలని కోరుతూ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి నివాసం వద్ద భువనగరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగారం అంజయ్య ,ఆలేరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు రావుల రవీందర్‌రెడ్డి కలిసి వినతిపత్రం అందజేశారు.ఆలేరు కోర్టు ఏజీపీఏ పోస్టును భర్తీ చేయాలని కోరారు.ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించారన్నారు.



వాటర్‌క్యాన్లు పంపిణీ

భువనగిరిరూరల్ :భువనగిరి మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో ఆ గ్రామ ఎంపీటీసీ రాంపల్లి కృష్ణగౌడ్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు ఉచితంగా వాటర్‌క్యాన్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సీఐకి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీపీ

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



కొండమల్లేపల్లి మండల నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన రాఘవేందర్‌రెడ్డిని ఆదివారం కొండమల్లేపల్లి మండల ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి స్థానిక పోలీస్ స్టేషన్‌కు వెళ్లి సీఐ రాఘవేందర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరు వేమన్ రెడ్డి, మాజీ సర్పంచ్ అందుగుల ముత్యాలు, శ్రీను, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కోఆర్డినేటర్ ఎండీ.ఖదీర్, ఆర్.సేవానాయక్, సుధాకర్, నాగేంద్ర, తుకారం, రమేష్, గిరి తదితరులు ఉన్నారు.

ప్రతి రజక కుటుంబానికి బీసీ బంధు అందచేయాలి

నవతెలంగాణ-చండూరు

ప్రతి రజక కుటుంబానికి బీసీ బంధు అందజేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం గట్టుపల్ మండల కేంద్రంలో రజక వృత్తిదారుల సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రజకులకు బీసీ బంధు ఒక లక్ష రూపాయలు, వృత్తి చేసుకునే వారికి దోభి ఘాట్లు, ఆధునికమైన వాషింగ్ మెషిన్లు ఇచ్చి పార్టీలకు అతీతంగా ప్రతి రజక కుటుంబానికి అందచేయాలన్నారు. ఉచిత విద్యుత్ బిల్లులు కట్టలేదని రజక కుటుంబాలని విద్యుత్ అధికారులు వేధిస్తున్నారని, వెంటనే అ బిల్లులు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పగిల్ల శంకర్, పగిల్ల యాదయ్య, పగిల్ల జంగయ్య, రమేష్, కిరణ్, వట్టికోటి మహేష్, ఆది, సాయికుమార్, వంశీ, శివ, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

పెద్ద నారాయణరెడ్డి మృతి బాధాకరం

ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

నవతెలంగాణ-చింతపల్లి



చింతపల్లి మండలం వర్కల గ్రామానికి చెందిన గడ్డం పెద్ద నారాయణరెడ్డి మృతి బాధాకరమని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం పెద్ద నారాయణరెడ్డి దశదిన కర్మ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారిలో మనో ధైర్యాన్ని నింపారు. ఆయన వెంట సర్పంచ్ వింజమురి రవి తదితరులు ఉన్నారు.

ఇసుక అక్రమరవాణాను అరికట్టాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలోని పెద్దవాగు నుండి ఇసుక అక్రమరవానాను రెవెన్యూ మైనింగ్ శాఖ అధికారులు అరికట్టాలని, ఆర్టీఏ శాఖ వారు ఫిట్నెస్ లేని ట్రాక్టర్లను సీజ్ చేయాలని బీజేపీ నాయకులు బీరుకూరి ప్రదీప్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఇటీవల అధికంగా వర్షాలు కురుస్తున్న కారణంగా ఆలేరు పెద్దవాగు ప్రవహిస్తుందని, నీరు ప్రవహి స్తుండడంతో అనేకమంది ప్రజలు సంతోషంగా వచ్చి సెల్ఫీలు దిగుతున్నారే తప్ప ఇసుక అక్రమంగా రవాణా జరిగినప్పుడు మాత్రం అడ్డుకోవడం లేదని ప్రశ్నించారు. ఇసుక అక్రమంగా తరలకుండా ప్రజలు అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.

పండ్ల తోటల పెంపకానికి 31లోగా దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం, ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో తోటల పెంపకానికి, బిందు సేద్యం పరికరాలకు ప్రభుత్వం రాయితీలకు ఈ నెల 31లోగా రైతులు దరఖాస్తు చేసుకోవాలని స్థానిక ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి కోరారు. ఐదెకరాల లోపు రైతులు, ఎస్సి, ఎస్టీ, ఉపాధి జాబ్ కార్డులున్న రైతులు అర్హులని పేర్కొన్నారు. పండ్లతోటలు మామిడి, బత్తాయి, నిమ్మ జామ, సీతఫలం, సపోట, మునగ, డ్రాగన్, నేరేడు, దానిమ్మ, కొబ్బరి తదితర పండ్ల నాటిన రైతులకు వెనువెంటనే ఆధార్ లింక్ తో బ్యాంకు ఖాత నెంబర్ ఇస్తే డబ్బులు జమ అవుతాయన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్, వ్యవసాయ విస్తరణ అధికారి, ఎడిఎ, ఎపిఓ, ఎంపిఓ, ఎంఎఓ, ఎంపిడిఓలకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

కృష్ణారెడ్డి స్ఫూర్తితో పోరాడుదాం

సిపిఐ (ఎం -ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు డేవిడ్ కుమార్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి : కృష్ణారెడ్డి స్ఫూర్తితో ఎన్.ఐ.ఏ,ఊపా చట్టాల రద్దుకై పోరాడుదాం.అని సిపిఐ (ఎం -ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు డేవిడ్ కుమార్ పేర్కొన్నారు గోదావరిలోయ ప్రతిఘటనోద్యమ నాయకుడు,అజ్ఞాత దళ కమాండర్,సరసనపల్లిలో పోలీసుల ఎన్ కౌంటర్లో అమరుడైన కామ్రేడ్ పజ్జూరి కృష్ణారెడ్డి 23వ వర్ధంతి సభ సిపిఐ (ఎం -ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఆదివారం నార్కట్ పల్లి మండలం పల్లెపహాడ్ గ్రామంలో నిర్వహించారు. సరసనపల్లి అమరుల స్మారక స్తూపం వద్ద కృష్ణారెడ్డి జీవిత సహచర ఎర్రజెండా ఎగురవేశారు అనంతరం అమరులను స్మరిస్తూ మౌనంపాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీడిత,తాడిత అణగారిన వర్గాలకోసం కామ్రేడ్ చంద్రపుల్లారెడ్డి రూపొందించిన ప్రతిఘటన పోరాట వెలుగులో కృష్ణారెడ్డి ఉద్యమిచాడని అన్నారు.గ్రామంలో పెత్తందార్లు,భూస్వాముల ఆగడాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్మించాడని అన్నారు.తీవ్ర నిర్బంధాలను ఎదుర్కొని అశేష ప్రజల విముక్తికోసం కామ్రేడ్ కృష్ణారెడ్డి పోరుబాట పట్టాడని అన్నారు.ఖమ్మం,వరంగల్ ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులకు, గిరిజనులకు, దళిత, బహునులకు ఆత్మబంధువుగా విజయ్ అన్నగా పరిచయమై అజ్ఞాత దళ నాయకుడుగా పోడు భూముల రక్షణకై ఉద్యమించాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షుడు ఇందూరు సాగర్, ఐ.ఎఫ్. టి. యు జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి బొంగరాల నర్సింహ, బొమ్మిడి నగేష్, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి చిరంజీవి, పి వై ఎల్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు మామిదోజు వెంకన్న,బి.వి చారి,సిలువేరు జానయ్య, బీరెడ్డి సత్తిరెడ్డి,వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కుంచం వెంకన్న,జానపటి శంకర్,చంద్రశేఖర్, సైదులు, రమేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో ఉన్న భవనం

నిద్రలు లేని రాత్రులు గడుపుతున్న విద్యార్థులు

- **పట్టించుకోని అధికారులు**

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి పట్టణ కేంద్రంలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో ఎన్నో ఏండ్ల నుండి ఉన్న హాస్టల్ భవనం ఏదైతే ఉందో ప్రస్తుతం అది శిథిలావస్థకు చేరి ప్రస్తుతం ప్రమాదంలో ఉన్నదని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు తెలిపారు.శనివారం రాత్రి సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలను వనం రాజు ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ బృందం పరిశీలించింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. 5 రోజులుగా పడుతున్న విస్తారమైన వర్షాల కారణంగా అది మొత్తం కూడా పైనుండి నీరు కారుతూ ప్రమాదం అంచులో భవనం ఉందన్నారు. సంబంధిత అధికారులు, ఆ పాఠశాల ప్రిన్సిపాల్ ఆ విద్యార్థులను ఆ వసతి గృహం నుంచి ఖాళీ చేయించి ప్రత్యామ్నాయం చూపి వసతి కల్పించాలన్నారు.ప్రిన్సిపాల్ కనీసం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.2017లో ఆ పాఠశాలకు వసతి గృహాలకు సంబంధించి 3 భవనాలు రూ.6 కోట్ల వ్యయంతో అంచనా వేసి భవనం మంజూరైనవి పిల్లర్ల వరకు పూర్తయ్యాయని తెలిపారు. అటు నూతన భవనం పూర్తిస్థాయిలో నిర్మాణం కాక,ఇటు పూర్తిగా శిథిలావస్థలో ఉన్న భవనంలో ఉంటూ రాత్రిపూట నిద్రపోకుండా బిక్కుబిక్కుమని ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని నిద్ర పోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని విద్యార్థులు మొరపెట్టుకోవడం బాధాకరమన్నారు.ఈ హాస్టల్లో ప్రస్తుతం ఐదవ తరగతి నుంచి ఇంటర్ సెకండియర్ వరకు 600 మంది విద్యార్థులు ఈ పాఠశాలలో చదువుతున్నారు. ఈరోజు 520 మంది విద్యార్థులు హాస్టల్‌లో హాజరయ్యారన్నారు.అంటే మనకు అర్థమవుతుంది ఇక్కడ వారి యొక్క బాధలు కష్టాలు అనేటివి స్పష్టంగా కనబడుతున్నాయన్నారు.600 మంది విద్యార్థులకు ఒకటే కుళాయి సంబందించిన మోటారు ఒకటే ఉందని తెలిపారు. ఇక్కడనే గంటల తరబడి ఉండి స్థానాలు, బట్టలు ఉతుక్కోవడానికి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెప్పారు.ఈ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదన్నారు. మొదటగా వెళ్ళిన వారికి కూర దొరుకుతుందని తర్వాత వెళ్లిన వారికి అంటే సగటున రోజుకు 100 మందికి కూర దొరకకుండా సాంబార్ వేసుకొని ప్రత్యామ్నాయంగా తినడం జరుగుతుందని విద్యార్థులు బాధతో చెప్పారని తెలిపారు. విద్యార్థులు మాట్లాడుతూ అన్నా మాకు హాస్టల్ వసతిని మార్చండి తర్వాత మా భోజనానికి సంబంధించిన నాణ్యత పెంచండని ఎస్ఎఫ్ఐకు విన్నవించారు.స్థానిక రెసిడెన్షియల్ పాఠశాల మున్సిపల్ పరిధిలో ఉందని శిథిలావస్థకు చేరుకున్న భవనాలను తొలగించే చట్టం మున్సిపల్ ఉందని వెంటనే విద్యార్థులను అక్కడి నుండి తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మున్సిపల్ అధికారులు, మున్సిపల్ చైర్మెన్ వెంటనే ఈ భవనాన్ని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో చింతల శివ, ఆ పాఠశాల ఎస్ఎఫ్ఐ నాయకులు బూడిద యశ్వంత్, బొల్లెపల్లి సుకుమార్, బేరావెంకట్, విగ్నేష్, రాజేష్ ఉన్నారు.



జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-నాంపల్లి

గ్రామపంచాయతీ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసమే చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం నాటికి 18వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆదివారం నాంపల్లి మండల పరిషత్ కార్యాలయం ముందు పంచాయతీ కార్మికులు చెవిలో పూలతో, మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతి వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) మండల నాయకులు పల్లెటి హరికృష్ణ, వెంకటయ్య, గాదెపాక మరియమ్మ, బిక్షమయ్య, గణేష్ ,యాదగిరి, స్వామి, వ,ఈరమ్మ, సులోచన, పార్వతమ్మ, యాదమ్మ, జయమ్మ అరుణ, సైదమ్మ, బిక్కు, జుమ్కిలాల్, జైపాల్ రెడ్డి, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమానికి పాడి ఆవును దానం చేసిన కుమారులు

నవతెలంగాణ-భువనగిరి

జాతీయ తల్లిదండ్రుల దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం దూదివెంకటాపురం గ్రామానికి కమ్యూనిస్టు నాయకుడు, తెలంగాణ సాయుధ రైతాంగపోరాట యోధుడు దుంబాల ప్రతాపరెడ్డి, ఆయన భార్య దుంబాల రంగమ్మల జ్ఞాపకార్థం ఆయన వారసులు దుంబాల రాజిరెడ్డి, దుంబాల శ్రీనివాస్ రెడ్డి, మ్యాక శశికళలు ఆదివారం భువనగిరి మున్సిపల్‌పరిధిలోని రాయగిరిలోని సహృదయ అనాథాశ్రమానికి పాడి ఆవును (దూడతో సహా)దానం చేశారు.ఈ సందర్భంగా సామాజిక ఉద్యమనాయకులు కొడారి వెంకటేష్ మాట్లాడుతూ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఆయన కుమారులు, కూతురు సుమారు రూ.40 వేల విలువచేసే పాడి ఆవును ఆశ్రమానికి దానం చేయడం గొప్ప విషయమన్నారు.ఆశ్రమంలోని సుమారు 55 మంది వృద్ధులకు పౌష్టికాహారం అందించాలని, దాతలు చేసే సహకారాన్ని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి రోజూ నాలుగు లీటర్ల పాలను ఇచ్చే పాడి ఆవును దానం చేయడం చాలా హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో దుంబాల రంగమ్మ ప్రతాపరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్ దుంబాల ప్రభాత్‌రెడ్డి,సభ్యులు దుంబాలరత్న, తోటకూరి సత్తిరెడ్డి, కల్వకోట గోపిచారి, చాకలి రాజు, మల్లయ్య గణేష్, సహృదయ అనాధ ఆశ్రమం నిర్వాహకులు యాకూబ్ భీ చోటూ, అఖీమ్, సహృదయ అనాథాశ్రమంలోని వృద్ధులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

నవతెలంగాణ-పెద్దవూర



అతివేగంగా వస్తున్న లారీ ఎదురుగా వస్తున్న కారును ఢీ కొన్న సంఘటనలో కారు నడుపుతున్న వ్యక్తి అక్కక్కడికక్కడే మృతి చెందిన సంఘటన ఆదివారం పెద్దవూర మండలం నాగార్జున సాగర్ హైదరాబాద్ జాతీయ రహదారిపై జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...మిర్యాలగూడకు చెందిన పిల్లి శంకర్ (39) కార్ డ్రైవర్‌గా కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. అతను తన బంధువులు అయిన ఎలిమినేటి మైసయ్య, అబ్రహం, సిలోవ వెంకట రమణ, జాషువ, కలిసి కారులో దేవరకొండకు వారి బంధువుల ఇంటికి వెళుండగా మధ్యాహ్నం పెద్దవూర లోని మార్కెట్ యార్డ్ వద్దకు వచ్చేసరికి, అదే సమయంలో హైద్రాబాద్ వైపు నుండి పెద్దవూర వైపుకు వస్తున్న లారీ అతివేగంగా, కార్‌ను ఢీ కొట్టింది. కారు నడుపుతున్న పిల్లి శంకర్ అక్కడిక్కక్కడే చనిపోయారు. మిగతా ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. మృతునికి ఒక కుమార్తే, కుమారుడు వున్నారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడి భార్య రాధిక ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సత్యనారాయణ స్వామి ఆలయంలో దొంగల భీభత్సం

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీలో సత్యనారాయణ స్వామి ఆలయంలో శనివారం దొంగలు చోరీకి పాల్పడి బీభత్సవం సృష్టించారు. ఆలయంలో స్వామివారికి అలంకరించిన దాదాపు 4 కిలోల వెండి ఆభరణాలు అపహరణకు గురయ్యాయి. సత్యనారాయణస్వామి ఆలయం అదేవిధంగా హిల్ కాలనీ డౌన్ పార్క్ వద్ద ఉన్న శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయంలో అమ్మవారి పుస్తెలతాడును కూడా అపహరించారని, రెండు దొంగతనాలు ఒకే ముఠా చేసి ఉంటారని విజయపురి నార్త్ ఎస్ఐ సురేష్ తెలిపారు. క్లూస్ టీంను రంగంలోకి దింపామని, ఆధారాలు సేకరించి ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపిస్తామని తెలిపారు. ఆలయ కమిటీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నాగార్జున సాగర్ టౌన్ ఎస్ఐ సురేష్ తెలిపారు.

సాగర్‌లో వరుస దొంగతనాలు

నాగార్జునసాగర్‌లోని ఆలయాల్లో వరుస దొంగతనాలతో దొంగలు తమ చేతివాటాన్ని ప్రదర్శిస్తున్నారు. గతంలో ఆలయాల్లో వరుస నాలుగు సార్లు ధోగతనం ఘటన మరువక ముందే తాజాగా సత్యనారాయణ స్వామి ఆలయంలో శనివారం రాత్రి భారీ చోరీ జరిగింది. ఇలా వరుస దొంగతనాలు చేస్తూ దొంగలు పోలీసులకు సవాల్ విసురుతున్నారు.

ఆగస్టు 6 న ఏఐఎస్ఎఫ్ మాజీ విద్యార్థి నాయకుల ఆత్మీయ సమ్మేళనం

నాగార్జునసాగర్ : ఉమ్మడి నల్లగొండ జిల్లా ఏఐఎస్ఎఫ్ మాజీ విద్యార్థి నాయకుల ఆత్మీయ సమ్మేళనం ఆగస్టు 6 న నిర్వహిస్తున్నట్టు ఏఐఎస్ఎఫ్ జిల్లా మాజి సీనియర్ నాయకులు కట్టా వెంకట్ రెడ్డి తెలిపారు. ఆదివారం నాగార్జున సాగర్‌లోని విజయ విహార్‌లో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి మాజీ నేతల ఆత్మీయ సమ్మేళన సన్నాహక సమావేశం ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి జిల్లా యాదయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి మాట్లాడారు. విద్యార్థి ఉద్యమంలో పనిచేసిన వారు ప్రస్తుతం వివిధ రంగాలలో పనిచేస్తున్నారని వారిని అందరిని ఒకే వేదిక మీద తీసుకొచ్చేందుకు ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఏఐఎస్ఎఫ్‌లో పనిచేసిన ప్రతి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పొదిల శ్రీనివాస్, తిప్పర్తి మహేష్ తదితరులు పాల్గొన్నారు.